పెంకుటిల్లు అమ్మకం

విజయవాడ, రామా నగరం, ద్రోణంరాజువారి నందులో నున్న 24-1-11 నెం. డాబా ఇంటి ఆవరణలో సుమారు 60 చ.గ. స్థలములో గల రెండు గదుల చిన్న పెంకుటిల్లు అమ్మబడును.

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER UDDHARAKA K. NAGESWARA RAO సంపుటం 58 సంచిక 255

మదరాసు సోమవారం 19-12-1966 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను సమర్థవముగాను తయారుచేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా, ఆంధ్రదేశమందంతటను బ్రాంచులు. ఏజన్సీలు కలవు.
బ్రాంచి- 501 మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

అభ్యర్థుల జాబితా: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతృప్తి

20 స్థానాలలో ఉత్తమ అభ్యర్థులను పెట్టినట్లయితే బాగుండేదని వివరణ

16 అసెంబ్లీస్థానాలకు, 6 లోక్‌సభ స్థానాలకు ఇంకా నిర్ణయం జరగాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబర్ 18:

"వచ్చే ఎన్నికలకు కేంద్ర ఎన్నికలసంఘం నిర్ణయించిన ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థులజాబితా మీకు సంతోషం కలిగించిందా" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిని నేడు విలేకరులు ప్రశ్నించగా, "సంతోషం లేక పోవడం అనేది లేదు", అని ఆయన జవాబిచ్చారు.

అయితే ఒక యిరవై స్థానాలకు యింకా ఉత్తమమైన అభ్యర్థులను పెట్టినట్లయితే జయము సులభమయ్యేదని తమ భావమనీ, ఇప్పటికి 287 స్థానాలలో సుమారు రెండువందల స్థానాలు కాంగ్రెసు పక్షం గెలుస్తుందని తాము ఆశిస్తున్నామనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శాసనసభకు 16 స్థానాలకు, లోక్‌సభకు ఆరు స్థానాలకు యింకా అభ్యర్థులను కాంగ్రెసు అధ్యక్షులు నిర్ణయించవలసి వున్నదనీ, మిగతా జాబితా అంతా పూర్తిఅయినదనీ ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఢిల్లీనుండి విమానంలో హైదరాబాద్‌కు తిరిగివచ్చారు.

'అనందవిలయం' లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, "వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించటం దాదాపు పూర్తి అయిపోయింది గనుక కాంగ్రెస్ వాదులందరూ కూడా ఇక కాంగ్రెసు అభ్యర్థుల అఖండ విజయానికి హృదయపూర్వకంగా పని చేయవలసి వున్నది" అని ముఖ్యమంత్రి అన్నారు

ప్రదేశ్‌కాంగ్రెస్ చేసిన సిఫార్సులు జాబితా అంగీకరించి వుంటే బాగుండేదని మా భావమా అని ప్రశ్నించగా, ప్రదేశ్‌కాంగ్రెస్ సిఫార్సులు కూడా ఇంకా మెరుగు చేసే అవకాశము వుందని ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

అయితే, వాటిపై కొంత మెరుగు జరిగిందంటారా అని అనగా "కొంతవరకు అని చెప్పవచ్చును" అని అన్నారు. ఇక స్థానాల విషయమై వివాదము సమసిపోయింది గనుక, సామరస్యము అవగాహన కలిగి ఆంధ్ర కాంగ్రెస్ వాదులు కలసిమెలసి కాంగ్రెస్ విజయానికి పని చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసువాదులు కలసిమెలసి పని చేయాలనే బాధ్యతను గుర్తిస్తారని తాము ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి అనగా, ఇంతవరకు ఆ జ్ఞానము లేనట్లే గదా అని ఒక విలేకరి అన్నాడు. ఇంతవరకు ఆ జ్ఞానము లేదని ఎవరు అన్నారు అని ముఖ్యమంత్రి అన్నారు. బాగా కలిసి పని చేస్తారని తమ ఆశ అని మాత్రమే ముఖ్యమంత్రి అన్నారు

ప్రధానమంత్రి జనవరి 3 వ తేదీన హైదరాబాదు వస్తారని, వాళ్లన తేదీన ఒకటి రెండు జిల్లాల్లో పర్యటిస్తారని, ఇక్కడ మూడవ తేదీన సైన్సు కాంగ్రెసు ప్రారంభోత్సవము, బహిరంగసభ, భూగర్భ కాన్వత పరిశోధనామందిరం శంకుస్థాపనోత్సవములో పాల్గొంటారని ముఖ్యమంత్రి అన్నారు.

ఎన్నికల కొరకు ఆమె తిరిగి మరొకసారి ఆంధ్రకు రాగలరని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రదేశ్‌కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ లోక్‌సభకుసిఫారసు, ఒంగోలు, విశాఖపట్నం, చిత్తూరు, రాజంపేట, అదిలాబాద్ స్థానాలకు అభ్యర్థులను ఇంకా నిర్ణయించవుంటిమన్నారు.

శాసనసభకు పరిశుద్ధంద్రపురం, నంపర, తెనాలి, పామ్నూరు, దుగ్గిరాల, చిత్తూరు, మదనపల్లి, పలమనేరు, కుప్పం, రాజంపేట, కదిరి, నల్లమడ, గూరంట్ల, హిందూపురం, పెనుగొండ, గద్వాలకు ఇంకా అభ్యర్థుల నిర్ణయం కావాల్సివున్నదని శ్రీ సంజీవరెడ్డిని, తమను పంపదించి కాంగ్రెసు అధ్యక్షులు ఈ స్థానాలకు ఒక వారంరోజులలో అభ్యర్థులను నిర్ణయిస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

సిద్దిపేట స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిని ముఖ్యమంత్రి నిర్ణయిస్తారనీ, గద్వాలకు ప్రస్తుత సభ్యుడు శ్రీ కృష్ణరాంభూపాల్ స్వయంగా పదువ గల స్థితిలో వున్నట్లు కాంగ్రెసు అధ్యక్షులు నిర్ణయించినట్లయితే అధికారవర్గము వారిని పెట్టడానికి అభ్యంతరము లేదని తెలిపినట్లు తెలుస్తోంది

చిత్తూరు లోక్‌సభ స్థానానికి శ్రీ యస్ పి. చెంగల్వరాయనాయుడు కాంగ్రెసు అభ్యర్థిగా వుండడానికి అంగీకరిస్తే అక్కడ శాసనసభ స్థానాలు, ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చెంగల్వరాయనాయుడుతో సంప్రదించి నిర్ణయించాలని కూడా అధికారవర్గం అనుకున్నట్లు తెలుస్తున్నది

శాసనసభకు నిర్ణయమైన 267 స్థానాలలో ప్రత్యర్థివర్గానికి 102, అధికారవర్గానికి 165 స్థానాలు కేటాయించబడ్డాయనీ, ఇంకా నిర్ణయం కావలసిన 16 స్థానాలలో దాదాపు సగము అధికారవర్గానికి రావచ్చునని అధికార వర్గ ప్రతినిధి ఒకరు అన్నారు.

ముఖ్యమంత్రి ఇవాళ విమానంలో ఢిల్లీ

(8 వ కాలం చూడుడు)

దేశీయాంగ శాఖామంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈనెల 14 వ తేదీన న్యూఢిల్లీలో పోలీసు పరిశోధన సలహామండలికి ప్రారంభోత్సవం జరిపారు.

బారత్ ఆహార అవసరాలపై జాన్సన్-నెహ్రూ చర్చలు: త్వరలో న్యూఢిల్లీలో ప్రకటన

న్యూయార్క్, డిసెంబర్ 18: 'వైట్ హౌస్‌వద్ద తమకు భారత రాయబారి శ్రీ బి.కె. నెహ్రూకు మధ్య నిన్న జరిగిన సమావేశం ఫలితాలను రహస్యంగా ఉంచవలసినదిగా అధ్యక్షుడు జాన్సన్, అమెరికన్ ఉద్యోగులను, భారత ఉద్యోగులను ఆదేశించారని 'న్యూయార్క్‌టైమ్స్' పత్రిక నిన్న ప్రకటించింది. నిన్నటి యీ సమావేశంలో అధ్యక్షుడు, భారత రాయబారీ, భారత దేశం యొక్క ఆహార అవసరాలను గురించి చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

ఈ చర్చలనిర్ణయాన్ని భారత ప్రభుత్వం, న్యూఢిల్లీలో ప్రకటించటం ద్వారా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి ఘనంగా సహాయం చేయాలన్న ఉద్దేశ్యంతో అధ్యక్షుడు జాన్సన్, తమ చర్చల వివరాలు బయటికి పొక్కకుండా అంతవిధించి ఉండవచ్చునని 'టైమ్స్' సూచించింది.

దక్షిణాఫ్రికా జాతి విపక్షత మానవజాతికే అపచారం

సమితికార్యాలయం (న్యూయార్క్), డిసెంబరు 18 దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానం 'మానవ జాతికే అపచారమని, సమితి సర్వప్రతినిధి సభ నిన్న పెద్ద మెజారిటీతో వోటు చేసింది

తీర్మానానికి అనుకూలంగా 84 వోట్లు రాగా దక్షిణాఫ్రికా, పోర్చుగల్ మాత్రం వ్యతిరేకంగా వోటు చేశాయి

దక్షిణాఫ్రికాలో పరిస్థితి శాంతికి భద్రతకు ఉపద్రవకరంగా తయారైందని గూడా యీ తీర్మానం పేర్కొన్నది.

కేరళలో పదిమంది అభ్యర్థులు

ఎర్నాకులం, డిసెంబర్ 17: కేరళప్రదేశ్ కాంగ్రెసు పక్షం ఒకలోక్‌సభ మూడు శాసనసభ స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇదివరలో మొత్తం 133 అసెంబ్లీస్థానాలలో 122కు అభ్యర్థుల పేర్లు తెలిపింది. లోక్‌సభకు గం19స్థానాలలో 16 స్థానాలకుకూడా అభ్యర్థులను నిర్ణయించి వున్నది.

(3 వ కాలంతరువాయి)

నుండి హైదరాబాద్ వచ్చినపుడు అనేకమంది కాంగ్రెసువాదులు ఆయనకు విమానాశ్రయంలో అఖండమైన స్వాగతము ఇచ్చారు. పలువురు ఆయనకు పుష్పమాలలు సమర్పించారు. ముఖ్యమంత్రితో పాటు ఆర్థికమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి, ప్రదేశ్‌కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి వచ్చారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ వి బి రాజు, శ్రీ జి. వి. కొండయ్య, శ్రీ అనె సంజీవరెడ్డి, శ్రీ జలగం వెంగళరావు, మంత్రి శ్రీ మీర్ ఆదాము దిలీఖాన్ ప్రభృతులు మరొక విమానంలో వచ్చారు.

ముఖ్యమంత్రి తాము మూడు వారాలకు రోజుల వరకు రాజధానిలోనే వుంటామని అన్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి పథకాల వెనుకబాటు

కొత్తపథకాలు మంజూరు చేయరాదని అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాదు, డిసెంబరు 18 ప్రభుత్వము వారు ఇచ్చి వున్న హామీలకు విరుద్ధంగా నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి పథకము నిర్మిత కార్యక్రమము ప్రకారము అమలు జరుగవలసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముగాని, సహకార కేంద్ర భూమి తనఖాబ్యాంకుగాని పంపే కొత్త పథకాలను మంజూరు చేయకూడదని అగ్రికల్చర్ రీ ఫైనాన్సు కార్పొరేషన్ నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద 2 90 లక్షల ఎకరాలు సాగుకు లాయకీగా మార్చి అభివృద్ధి చేయుటకుగాను రీ ఫైనాన్సు కార్పొరేషన్ రు 830 80 లక్షలకు పథకమును మంజూరు చేశారు అందులో అప్పు ఇచ్చే మని 1964 డిశంబరులో భూమి బ్యాంకు చేపట్టింది 1966 జూన్ నాటికి 1 46 లక్షల ఎకరాల భూమి అభివృద్ధి చేయుటకు రు 3 71 లక్షలు ఋణాలు ఇచ్చారు. 5 80 లక్షల ఎకరాలకు 1966 జూన్ నాటికి రిజర్వాయరు మండి రైతులకు నీటిని సప్లయి చేస్తామని మాట ఇచ్చివున్నారు

దురదృష్ట శాత్ ప్రతికూల వాతావరణ పరిస్థితులు వర్షాభావము వీర్చడి పనులకు నీరు సరఫరాలుటకు పీలువడక, నీటి కొరత వలన రిక్లమేషన్, అభివృద్ధి పథకము అమలు దెబ్బతిన్నది.

నిర్మిత కార్యక్రమము ప్రకారము పని జరుగకపోవడమును అగ్రికల్చర్ రీ ఫైనాన్సు కార్పొరేషన్ తీవ్రంగా తీసుకొనుటయేగాక నీరు వదులుటకు చాలా ముందుగానే రు. 350 లక్షల వరకు ఋణాలు ఇచ్చినందుకు తప్పు పట్టారు.

ఇక్కడ ఇలా వుండగా ఋణాలు తీసుకున్న రైతులు 1967 జూన్ నాటికి తమ భూములను సాగుకు సిద్ధం చేయగలమని అంటున్నారు. అప్పటికే నీటిని కూడా వదలవచ్చును.

ఈ నాడు లోని సబబును గుర్తించకుండా రీ ఫైనాన్సు కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ నుండి కొత్తగా రీఫైనాన్సు పథకము దేనినీ స్వీకరించమని నిర్మొగమాటముగా రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పివేశారు. అంతేగా ఇకముందు నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి పథకమును కూడా విరమించుకోవలసినట్లు ఇక్కడి అధికార్లకు తెలియజేసినట్లు కూడా తెలుస్తున్నది.

కె సి. కాలవ, తుంగభద్ర ఎగువకాలవ పథకాలలో సహా అనేక పథకాలు మంజూరు కావలసి వున్నట్లు, ఆమోదించి కార్పొరేషన్‌కు పంపించవలసినవి కొన్ని రాష్ట్రప్రభుత్వము ముందు వున్నట్లు ఇక్కడ విచారణలో తెలియవచ్చింది ఈ వ్యవహారంలో ఇంత కాటిన్యం పనికిరాదని కార్పొరేషన్‌కు ప్రభుత్వము విజ్ఞప్తి చేయదలచింది. అపారంగా స్వయంనమృద్ధి సాధనకు వ్యవసాయోత్పత్తిని పెంపొందించుటలో రాష్ట్రప్రభుత్వానికి ఈ దుస్కృతము తోడ్పడదని కూడా తెలియజేశారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వానికి కూడా విన్నవించాలని రాష్ట్రప్రభుత్వము నిశ్చయించింది.

రీ ఫైనాన్సు కార్పొరేషన్‌కు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వమువారు చేసిన విజ్ఞప్తికి సమాధానము సుముఖముగా వుండగలదనే ఉద్దేశ్యంతో భూమి తనఖాబ్యాంకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టు అభివృద్ధి పథకము అమలును కొనసాగిస్తూనే వుంది

ఇవాళ ఉదయం ప్రాథమిక భూమి తనఖాబ్యాంకుల ప్రతినిధులు అయిదవ వార్షిక సమావేశంలో సహకారశాఖామంత్రి శ్రీ తోట రామస్వామి ఈ విషయం పరిస్థితిని గూర్చి ప్రస్తావించి రీఫైనాన్సు కార్పొరేషన్ దృక్పథాన్ని గట్టిగా విమర్శించారు సకాలానికి పర్మాలు రానందుకు ఎవరిని నిందించటం అంటూ ఈ వ్యవహారంలో సబబును గుర్తించి రీఫైనాన్సు కార్పొరేషన్ ఉదారముగా వ్యవహరించగలదని ఆశిస్తున్నానన్నారు

నాగార్జునసాగర్ పథకము మినహా మిగిలిన ప్రతి పథకము సకాలానికి అమలు జరిగినట్లు, అదిలాబాద్ జిల్లాలో కడెం ప్రాజెక్టు క్రింద పంట దిగుబడి ఎక్కువగా వుండే విధంగా ఆయకట్టు అభివృద్ధి జరిగినట్లు సహకారశాఖా మంత్రి చెప్పారు రీ ఫైనాన్సు కార్పొరేషన్ సమకూర్చిన సహకార్యాలను వినియోగించుకొనుటలో ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ ముందంజలో వున్నట్లు మంత్రి తెలియజేశారు.

స్వీగతోపన్యాసములో రాష్ట్ర సహకార కేంద్ర భూమి తనఖాబ్యాంకు అధ్యక్షుడు శ్రీ కాసు వెంకటరెడ్డి కూడా రీఫైనాన్సు కార్పొరేషన్ అనుసరిస్తున్న దృక్పథము వర్తమానముగా నిర్మడిన పరిస్థితిని గూర్చి ప్రస్తావించి రాష్ట్రప్రభుత్వం వారి అధినములో జరిపే పరిస్థితుల వలన నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి పథకము జయప్రదముగా అమలు జరుగుట సాధ్యపడకపోవచ్చునని అన్నారు. అభివృద్ధి తగినంతగా జరిపోవుటను రీఫైనాన్సు సంస్థగా ఆయన ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు కార్పొరేషన్ తీవ్రంగా భావించి నాగార్జునసాగర్ క్రింద నిర్మిత కార్యక్రమం ప్రకారం పని పూర్తి గాకపోతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు పథకమునకే గాక ఎంత మంచి పథకానికి ఇతర పథకాలకు కూడా డబ్బు ఇవ్వమని అన్నారనీ, ఇది నిజంగా తీవ్రమైన విషయమేనీ, పరిస్థితిని పరిశీలించి లోపాన్ని నివారించవలసిన సమయం వచ్చిందని ఆయన చెప్పారు శ్రద్ధగా పనిచేసి పని పూర్తి అయ్యేట్లు చూడవలసిందిగా ఆయన ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు

ఆనావృష్టికి గురియైన మనదేశ ప్రజలకు తోడ్పడండి.
విరాళాలను నగదు రూపంలోగాని, వస్తు రూపంలో గాని ప్రధానమంత్రి కరువుసహాయక నిధి
ప్రధానమంత్రి నివాసము, న్యూఢిల్లీ-11కు పంపండి.
DA—66/F 1.

జమ్ము-కాశ్మీరు కాంగ్రెసు అభ్యర్థులు సగంమంది క్రొత్తవారే: 8 గురు మంత్రులకు టిక్కెట్లు

శ్రీనగర్, డిసెంబర్ 18 రాష్ట్రశాసనసభకు, లోక్‌సభకు ఎన్నికచేసిన అభ్యర్థులలో సగంమంది యువతరంవారే

శాసనసభకు ఎన్నికచేసిన 71మందిలో 39 గురు క్రొత్తవారు పైగా ఈ39గురిలో 38గురు లాయర్లు. మొత్తం 75 స్థానాలకు కాంగ్రెసు పోటీ చేస్తున్నది. మిగిలిన4గురి పేర్లు తరువాత ప్రకటిస్తారు

ఆరు లోక్‌సభస్థానాలలో పోటీకి రాష్ట్ర మంత్రులు ఏ ఎం. తరిక్, కుక్‌బకులా కేంద్ర ఉపమంత్రి మహమ్మద్ షఫికురేషి, బ్రిగేడియరు గన్వారాసింగ్, అగానయ్యద్ అహమ్మద్ ఇంద్రజిత్ మల్‌హోత్రాలను ఎన్నిక చేశారు.

ఇప్పటిరాష్ట్రమంత్రులు 10మందిలో శ్రీ గయాసుద్దీన్, శ్రీడి. పి ధార్‌మినహా తతిమా 8మందికి టిక్కెట్లు ఇచ్చారు

ముఖ్యమంత్రి శ్రీసాదిక్ అలీకడజ్‌నియా జకవర్గంనుండి, ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీవయ్యద్‌మార్‌కానీం వెరినాగ్‌నుంచి ఆపెంట్లికి పోటీచేస్తారు.

బీహారు నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17· శాసనసభా లోక్‌సభా స్థానాలకు కాంగ్రెసుఅభ్యర్థుల నిర్ణయం గురించి ముఖ్యమంత్రి కె. బి సహాయ్ ప్రత్యర్థివర్గ నాయకుడు, విద్యామంత్రిఅయిన శ్రీఎన్. ఎన్. సిన్హా నేడిక్కడ రెండుగంటల సేపు చర్చలు జరిపారు కేంద్రమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నివాసంలో వీరు చర్చించారు.

తమచర్చలు స్నేహపూర్వకంగా జరిగాయని శ్రీ ఎన్ ఎన్ సిన్హా విలేకరులకు తెలిపారు తమప్రయత్నాలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు ఉభయులు చెప్పారు కేంద్రఎన్నికల సంఘం ఆదేశానుసారం ఈచర్చలు జరిగాయి. రేపు తిరిగి చర్చిస్తారు.

అంకరిత పరిశోధన

సమితికార్యాలయం (న్యూయార్క్), డిసెంబరు 18. అంతరిక్షాన్ని శాంతియుతమైన కార్యాలకు ఉపయోగించటాన్ని గురించి అంతరిక్ష పరిశోధనను గురించి చర్చించటం కోసం 1967 సెప్టెంబరులో దీనున్నాలో సమితి సమావేశం ఒకటి జరపాలన్న తీర్మానాన్ని సర్వప్రతినిధి సభ ఏకగ్రీవంగా ఆమోదించింది

పాఠకులకు మనవి

ప్రస్తుతం మనదేశంలోని అన్ని వార్తాపత్రికలు అనేకసమస్యలను ఎదుర్కొంటూ పత్రికా ముద్రణ జరుపవలసి వస్తూయున్నది. వార్తాపత్రికలకు కావలసిన న్యూస్ ప్రింటు వెల అధికమగుటయే గాక పత్రికల ఉత్పత్తికగు ఇతరఖర్చులు గూడావిపరీతముగ పెరిగిపోయినవి. కనుక పత్రికల వెలలు ఎక్కువ చేయుట అత్యవసరమైనది.

1-1-1967 వ తేదీ నుంచి 'ఆంధ్రపత్రిక' చందా రేట్లు యీ దిగువ వివరించిన విధంగా యుంటాయి. పాఠకులు, న్యూస్ ఏజెంట్లు ఎప్పటివలెనే మాతో సహకరించవలసినదిగా కోరుచున్నాము.

ప్రస్తుత చందా మొత్తములు 1-1-67 నుంచి కొత్త రేట్ల కనుగుణంగా సవరించబడుతాయి.

	రూ.	పై.
ఆంధ్రపత్రిక దినపత్రిక 1కి ...	0	12
" ఆదివారం సంచికి 1కి	0	15

విమానం ద్వారా భారతదేశంలోపల

దినపత్రిక 1కి	-	0-16 పై.
ఆదివారం సంచిక	-	0-20 పై.

చందా వివరాలు

	పోస్టుద్వారా రు.	పై.	ఏజెంటుద్వారా రు.	పై
1 సంవత్సరము ...	51	00	44	00
6 నెలలు ...	25	50	22	00
3 నెలలు ...	12	75	11	00
1 నెల ...	4	25	3	75

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

పోలీసుల 'పెదిరింపుల'పట్ల పారిశంకరుల నిరసన

అసమ్మతిగా గంగాజలం స్వీకరించటానికి కూడా జగద్గురువుల నిరాకరణ

పూరీ, డిసెంబర్ 18 జగద్గురు పూరీ శంకరాచార్యులవారు తమకిష్టంపై పోలీసు బెదిరింపులకు నిరసనగా గంగాజలం స్వీకరించటానికి వెముఖత చూపారు.

నిన్న పూరీపట్టణంలో శంకరాచార్య ప్రాణరక్షణదినం" సందర్భంగా పూర్తి హర్తాలు జరిగింది.

స్వామివారు వైద్యపరీక్షకు కూడా అంగీకరించలేదు. ఒరిస్సామిలిటరీ పోలీసుదళాలు నిన్న పట్టణంలో విన్యాసాలు జరపడాన్ని శంకరాచార్యులు గర్హించారు.

నిన్న స్వామివారిని కలుసుకున్న జిల్లా మేజిస్ట్రేటు స్వామివారి క్షేమాలను పోలీసులు వేధిస్తున్నారనడం పరిగణిస్తారు

గోవధ నిషేధించాలంటూ శ్రీశంకరాచార్యులవారు నిరాహారవ్రతం ప్రారంభించి నేటికి 29 రోజులైంది. ఆయన దేహపరిస్థితి బాగా క్షీణించింది.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీరఘునాథసింగ్ నిన్న స్వామి వారిని సందర్శించి దీక్ష విరమించవలసిందిగా విజ్ఞప్తి చేశారు కాని జగద్గురువులు అంగీకరించలేదు

ఇదియిలావుండగా గోరక్షా సమితి అధ్యక్షుడు నిన్న పూరీజగన్నాథ ఆలయానికి ఎదురుగా బహిరంగసభ జరిగింది. అంతకుముందు కొందరు సాధువులు అలంకరించి ఆవునువెంట పెట్టుకొని పురవీధులలో ప్రదర్శనలు జరిపారు. జగద్గురువుల ప్రాణరక్షణకు ప్రార్థనలు జరిపారు నిన్న కటక్‌లోకూడా యీ పరదర్శంగా పాక్షిక హర్తాలు జరిగింది.

యోగనందీశ్వర మఠాధిపతి విజ్ఞప్తి

మైసూరులో కృష్ణరాజసాగర్‌లో నున్న యోగనందీశ్వర మఠాధిపతిస్వామిశంకరానంద పరస్వతి ప్రధానమంత్రికి ఒకతంతి పంపుతూ, పూరీశంకరుల ప్రాణాలను కాపాడవలసిందిగా అభ్యర్థించారు. "శంకరాచార్యుల ఆత్మాహుతి దేశానికే ఘోరమైన అరిష్టంగా పరిణమిస్తుంది "అని అన్నారు.

శ్రీ దొడ్డ సుబ్బారెడ్డి అకాల మరణం

నెల్లూరు, డిసెంబర్ 18: నెల్లూరు పార్లమెంటు సభ్యుడు శ్రీ దొడ్డ సుబ్బారెడ్డి నేడిక్కడ అకాలమరణం చెందారు ఆయన భౌతిక కాయాన్ని నెల్లూరుకు తీసుకువెళ్లారు

వారంరోజుల క్రిందట ఆయనకు గుండెపోటు వచ్చింది.

మొదటి వెస్ట్ లో వెస్ట్‌ఇండీస్ విజయం

బొంబాయి, డిసెంబరు 18:

బొంబాయిలో ఐదురోజులుగా జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో వెస్ట్ ఇండీస్ జట్టు నేడు లంచ్ అనంతరం కొద్ది సేపట్లో ఆరు వికెట్లతో విజయాన్ని సాధించింది.

లంచ్ వేళకు ఈ జట్టు 4 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. అంటే ఇంకో 79 పరుగులు సాధిస్తే విజయం వెస్ట్ ఇండీస్‌ది అయ్యే పరిస్థితి అప్పటికి ఏర్పడిపోయింది. లంచ్ అనంతరం ఆ పరుగులుకూడా సాధింపబడినాయి. విజయం లభ్యం అయింది.

ఉదయం ఆట ప్రారంభం కాగానే భారత్ జట్టు 'లెగ్ స్పిన్నర్' చంద్రశేఖర్ బౌలింగ్‌తో ఏదో సాధించవచ్చు అనుకున్నదిగాని అది సాధ్యంకాలేదు. గిబ్స్, హంట్, మరో 51 నిమిషాలపాటు ఆట సాగించారు. చివరకు చంద్రశేఖర్, గిబ్స్ వికెట్‌ను పడగొట్టారు. అప్పటికి గిబ్స్ చేసిన పరుగులు 51. 90 పరుగులుచేసి హంట్ కూడా అవుటయినాడు ఆ తర్వాత లాయర్, సోబర్స్ పార్టనర్‌షిప్ ప్రారంభమైంది. లంచ్ వేళకు వారు స్థిరపడ్డట్లే తోచింది. ఈ టెస్ట్‌లో వెస్ట్ ఇండీస్‌కు అధిక విజయావకాశం వుంది.

భారత్-మొదటి ఇన్నింగ్స్ 296; వెస్ట్ ఇండీస్ - మొదటి ఇన్నింగ్స్-421; భారత్ రెండవ ఇన్నింగ్-316.

WANTED

అగ్రికల్చర్ డిపార్టుమెంటులో అగ్రికల్చర్ ఇన్‌స్పెక్టర్లుగను, ఫీల్డ్‌మ్యాన్ II గ్రేడుగను, క్రాప్స్ ఇన్‌స్పెక్టర్లుగను, పనిచేసే వెల 1కి 130/-రూ.నుండి 180/-రూ వరకుజీతము సంపాదించుటకుశిక్షణపొందేనిమిత్తము (ఆంధ్రప్రదేశ్, మద్రాసు గవర్నమెంటుల జరపు పరీక్షలకు) Vth ఫారం, S.S L.C. మరియు మెట్రిక్యులేషన్ పాస్ లేక ఫెయిల్ అయిన అభ్యర్థులనుండిదరఖాస్తు పారములు కోరబడుచున్నవి ఉద్యోగము గ్యారంటీ. పోస్టల్ అడ్రసుకూడ కలదు 5 వేల కోర్సు ప్రాస్పెక్టస్సు మరియు అప్లికేషన్‌లకు రు. 1-50 M O చేయవలెను అప్లికేషన్ ఇ తెప్పించుకొన్నవారు పైనుపనే వేరుగావ్రాసి చేరవలసు కొద్దిపేట్లు మాత్రం కలవు Correspondent, S C Engineering College, Bellary Registered by Government

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్ట్రేషనుకై పంది లేక ఇంగ్లీషులో నమూనా వ్రాయండి. Board of Homeopathic Practitioners Punjal Fazilka (Punjab)

ఔషధములు

వారసింహ లేహ్యము

మేహము, విక్కాక, నిస్సత్తువలను హరించి తత్వవృద్ధిని, బలమును కలిగించును. 20 తు. డబ్బి రు. 4—50 రోజువుకు లేహ్యం—అజీర్ణము, మలబద్ధమును హరించి చక్కగా తాలిచే మగును. 15 తు రు. 1—75 పి.పి.పి అండ్ కో, పెరేడు, నెల్లూరు జిల్లా.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండరు నోటీసు

నెం 13/MD2/66-67 తేది 6-12-66

ఈ దిగువ మదహరించిన డాడ్జి ట్రక్కులను కొనుటకు, విడి విడిగా సీలు చేసిన టెండర్లు 17—1—67 తేది పాయంకాలము 4 గంటల లోపున వేరవట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెకానికల్ డివిజను—2, నాగార్జునసాగరు డాము, విజయపురి నార్త్, మిరియాలగూడ తాలూకా, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజున సాయంకాలం 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును.

టెండరు ఫారములు కావలసిన వారు ఒక్కొక్క ట్రక్కు టెండరు ఫారముల పెట్టు ఒక్కటికి రు. 5—12 పైసలవలె లెక్కరూపేణా నగదు, మనియార్డరు ద్వారాగాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెకానికల్ డివిజన్ నెం.—2, నాగార్జునసాగర్ డాము ఆఫీసుకు పంపి 26—12—1966 తేదినుండి 17—1—1967 వరకు పొందవచ్చును

1. క్యూడ్జి ట్రక్కు APL 943 నమూనా 105P6 165" పిల్‌బేస్, ఛాసిస్ నంబరు PAB 29235 ఇంజను నంబరు SPC 67686

టెండరు ధరావత్తు రు. 1,500/—

2. క్యూడ్జి ట్రక్కు APL 970 నమూనా 105P6 165" పిల్‌బేస్ ఛాసిస్ నంబరు PAB 29015 ఇంజను నంబరు SPC 67574.

టెండరు ధరావత్తు రు. 1,500/—

3. క్యూడ్జి ట్రక్కు APL 972 నమూనా 105 P 6 165" పిల్‌బేస్ ఛాసిస్ నంబరు PAB 29237 ఇంజను నంబరు 3357415.

టెండరు ధరావత్తు రు 1,500/—

4. క్యూడ్జి ట్రక్కు APL 976 నమూనా 105P6 165" పిల్‌బేస్ ఛాసిస్ నంబర్ PAB 29012. ఇంజను నంబరు SPC 67645.

టెండరు ధరావత్తు రు 1 500/—

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మెకానికల్ డివిజన్ నెం. 2, నాగార్జునసాగర్ డామ్.

లేఖలు

కోర్టుఫీజులు-స్టాంపులు

అయ్యా!

న్యాయస్థానములలో అయిదువందల రూపాయల, లేక అంతకులోపు స్మాల్‌కాజ్ దావాలకు మాటికి ఎనిమిది రూపాయలు చొప్పునను అయిదువందల రూపాయలకు పైబడిన స్మాలుకాజ్ దావాలకు మరియు అప్పీలు జడ్జిల్ దావాలకు మాటికి ఎనిమిదిరూపాయలు చొప్పునను, (హైకోర్టు) కోర్టుఫీజు చెల్లించవలెనని వకాలతనామాను స్టాంపులుకోర్టుఫీజు చెల్లించి, దావా దాఖలు చేయవలసిందిగా 1956 సంవత్సరము జనవరి 1వ తేదీనుండిఆమలులోకి వచ్చిన ఆంధ్రకోర్టుఫీజు అండ్‌నూట్సు వేల్యుయేషన్‌ఆక్టు (1956 సంవత్సరపు 7వఆక్టు) లోనిర్దేశించబడినది ఆంధ్రకారాను కక్షిదార్లు కోర్టుఫీజులు చెల్లించి న్యాయస్థానములలో దావాలు దాఖలు చేయుచున్నారు ఇంతవెచ్చుకోర్టుఫీజు భారతదేశములో నియుతర రాష్ట్రములలోను లేదు

ఇంతవెచ్చుకోర్టుఫీజు చెల్లించి న్యాయస్థానములలో దావాదాఖలు చేసినతరువాత విచారించుడి తీర్పు యిచ్చులోపల కొంత కాలహరణ జరగును దావాదాఖలు దర్శిలాన్న తీర్పులోపల కక్షిదారు దావా నడుపుటకు మరియు దావాస్వభావమునుబట్టియు, కోర్టు మండి ఉత్తర్వులు పొందు అవసరము అనేక పర్యాయములవుండును. దావాతీర్పుదర్శిలాను తీర్పు వలనమును పొందుటకు తీర్పు అమలు (గ్రంథము నడపుటలో కోర్టుమండి ఉత్తర్వులు అనేక పర్యాయములు పొందవలసి వుండును, కక్షిదారుడు కోరు మండి ఒక్క ఉత్తర్వు పొందుటకు ఒక పిటీషను చొప్పున దాఖలు చేయవలెను. పిటీషనులో కూడ ఉత్తర్వు పొందుటకుగల అవసరములు పేర్కొనుచు తెలియజేయుచు అప్పీలిచ్చుట' వకాలతనామా దాఖలుచేయుచు నివున్నారు ఏటికనుకు పొరపాటుగా ఒకటి పొయిన కోర్టుఫీజు చెల్లించవలసిన అవసరము ఉండదు కూడా కోర్టుఫీజు చెల్లించలేదు అప్పీలిచ్చుటకు యింతకు ముందు ఏట్టి ఫీజు లిచ్చెడు అవసరము ఉండదు కాదు.

కనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1966 సంవత్సరం జనవరి ఒకటవ తేదీనుండి అప్పీలిచ్చుటకు మూడు రూపాయల జనరల్ స్టాంపు లోపై వ్రాయ బడినదని ఇండియన్ స్టాంపు ఆక్టుకు సవరణఆక్టు (1965సంవత్సర 26వ ఆక్టు) జారీచేసెను

అరికమైన కోర్టుఫీజు చెల్లించి దావా దాఖలుచేసి ఫిటీషనుకు తిరిగికోర్టుఫీజు చెల్లించుచు, అప్పీలిచ్చుకు మూడు రూపాయల జనరల్ స్టాంపు వుండవలెనను యీ సవరణ చట్టము అమానుషమైనదని మాజీ అడ్వకేటు జనరల్ శ్రీదువ్వూరి వరదరాజాగారు పశ్చిమ గోదావరి జిల్లా బార్‌ఫెడరేషన్ వార్షికోత్సవ ఉపన్యాసములో చెప్పిరి వ్రాసినారు.

ప్రజాస్వామ్యములో న్యాయస్థానములకు వున్న ఉన్నతస్థానము మరియు ఉత్తర వ్యవస్థకులేదు న్యాయము పొందుటకు, కక్షిదారుడు సంతోషపూర్వకముగ భక్తి శ్రద్ధలతోను ఉన్నతమైన గౌరవముతోను న్యాయస్థానమునకు వచ్చు వాతావరణము కలిగించు బాధ్యత ప్రభుత్వముపై ఉండగా, యిందుకు భిన్నముగ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వైఖరియుచుండెను న్యాయస్థానమునకు వచ్చిన కక్షిదారుడు భయవిభ్రాంతులు పొంది ఎందుకు న్యాయ స్థానమునకు వచ్చితిరా యని బాధపడునట్లున్నది ఇట్టి పరిస్థితులలో అప్పీలిచ్చుటకు మూడు రూపాయల జనరల్ స్టాంపు వుండవలెనని చేసిన చట్టము "గోరుచుట్టుపై రోకటిపోటు" చందమున వుండెను అప్పీలిచ్చుటకు మూడురూపాయలు చెల్లించుట కష్టముగావుండగ ప్రభుత్వము స్టాంపు అమ్మువారికి మూడు రూపాయల జనరల్ స్టాంపు నమ్మయి చేయక పోవుటచే కక్షిదారుకు మూడురూపాయల జనరల్ స్టాంపు అదనుకు పొరకనందున ఏడు రూపాయల యాభై పైసలు స్టాంపు కొని ఉపయోగించుకోవలసివచ్చు చుండెను.

ప్రభుత్వము అప్పీలిచ్చుటకు మూడు రూపాయల జనరల్ స్టాంపు ఉండాలనిచేసిన సవరణచట్టము, సత్యదూరము మార్చు చేసి కక్షిదార్లపైన భారమును తగ్గించవలసినదిగా కోరుచున్నా—

ముదుంబై లక్ష్మీపార్థసారథి
(ఏలూరు పట్టణజనసంఘ అధ్యక్షుడు)

* * *

ఖాదీపనివారి కడగండ్లు

అయ్యా!

ఖాదీకి పుట్టినిల్లగు ఆంధ్రప్రదేశములో నేడుఖాదీలోర్పుకింద పనివేయు యేకుడు వారికి పడికేవారికి నేతగాండ్రకు కార్యకర్తలకు గతరెండు మాసములనుండి దాదాపు 60,000 మందికి పైకము లేదనే కారణమున పనులు స్తంభింపోయినవి. ఈ కారణమునే ఖాదీ ఉత్పత్తికి తీవ్ర అవరోధము యేర్పడినది మరియు కేంద్రములలో దూదిలేదు. ఏకులు లేవు. పడికిన పడుకు వారినుండి నూలు కొనుటకుగాని నేసిన వస్త్రమునకు నేతవారికి మజూరి చెల్లించుటలేదు నూలు ఉత్పత్తి లేనందున నేతవారికి నేతలు నిమిత్తం నూలు యిచ్చుటకు లేదు ఈ పరిస్థితులు గల్గినందుకు చాలా విచారించుచున్నాము

ఈ విధముగా వుంటే ఖాదీకి సమాధి జరుగును. ఆహార సమస్య గడ్డుగానున్న సమయములో తగిన పనిలేక బాధపడుచున్నారు. ఆర్థిక సహాయము వకాలతలో చేయుకన్న అశాంతికిన వాలముగన. కాన వెంటనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు అఖిలభారత ఖాదీ కమిషన్ అధ్యక్షులైన శ్రీ దేబర్‌గారు తగిన చర్య తీసుకొని నిరుద్యోగులుగా నున్న వేలకొలది పనివారలకు వెంటనే తోడ్పడుదురని మేము నమ్ముచున్నాము తిరిగి ఖాదీ ఉత్పత్తి, కొనుగోళ్ళు వెంటనే జరుగునట్లు తగు యేర్పాట్లు చేయించ కోరుచున్నాము

(సుకాం— శ్రీకృష్ణం) సాధు సుబ్రహ్మణ్యం

కక్షి సాధించడమే మావో లక్ష్యం

సోవియట్ పత్రిక వివరణ

మాస్కో, డిశంబరు 17: సాంస్కృతిక విప్లవ లక్ష్యాలను సాధించలేకపోయినందుకు కక్ష దీర్చుకోవాలన్న మావో ఉద్దేశమున్నట్లు సోవియట్ వారపత్రిక 'జా—రుబెజాం' తెలిపింది. ఇలా విఫలమవడానికి కారణం కార్మికులు రైతులు, రెడ్‌గార్డుల దవర్తన్యాలకు గురయిన స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకులకు అండగా నిలవడమేనని మావించింది అయితే ఈ వ్యాసంలో మావో పేరును స్పష్టంగా పేర్కొనలేదు.

పెద్దఎత్తున అల్లర్లు రెచ్చగొట్టిన ప్రోత్సాహకులు, అర్హతలేనివర్లు, అనుభవం లేని యువజనులను తమ స్వార్థ ప్రయోజనాలకు ఇంకా విస్తృతంగా ఉపయోగించుకోగలరని శంకించారు

"ఈ పథకాల వల్ల ఉత్పత్తికి విఘాతం ఏర్పడవచ్చు అందుకే వీటికి చట్టరీత్యా రక్షణ కల్పించే నిమిత్తం మావో, లిన్‌పియావోలకు అండగా యువకార్మికులను ప్రదర్శనలు జరుపమని ప్రోత్సహిస్తున్నారు" అని వివరించింది.

క్రీడారంగం:

భారతీయుల క్లిష్టపరిస్థితి: కుందరన్ బ్యాటింగ్ వికసం

బొంబాయి, డిశంబరు 18 వెస్టిండీస్‌కు భారతదేశానికి మధ్య యిక్కడి స్టేడియమ్ వద్ద జరగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో నిన్న నాల్గవరోజు ఆట ఆశారుగ పరిస్థితి బట్టి వెస్టిండీస్, గెలుపుకు అయత్నంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వారికి రెండవ ఇన్నింగ్స్‌లో యింకా ఎనిమిది వికెట్లు చేతిలో ఉండి, నేటి రోజు అంతా వారి ఆధినంలో ఉండగా గెలుపు సాధించడానికి వారికి యింకా 167 పరుగులు మాత్రమే కావలసి ఉంది. ఈ టెస్టులో యింతవరకు ఏడు వికెట్లు తీసుకొని వెస్టిండీస్‌కు యిబ్బంది కలిగించిన లెగ్‌స్పిన్నర్ చంద్రశేఖర్ ఇంకో అద్భుత కృత్యం ఏదైనా చేస్తే తప్ప యీ టెస్టును వారు గెల్చుకోవటం ఖాయమనే చెప్పవచ్చు

ఈ టెస్టును అన్నివిధాలా రక్షించుకొని, పైగా విజయం సాధించే అవకాశం లభించినప్పటికీ భారతదేశం, ఒక అలోచన అన్నది లేకుండా చాలా విరాళాలనకంగా బ్యాట్ చేసి 'టీ' తరువాత 45 నిముషాలకు 316 పరుగులకే ఆల్ అవుట్ అయినారు. అప్పటికి గెలుపొందడానికి 192 పరుగులు కావలసి ఉండిన వెస్టిండీస్, ఆట ఆరుకు రెండు వికెట్లు నష్టానికి 25 పరుగులు చేశారు. ఆ రెండు వికెట్లు చంద్రశేఖర్ తీసుకున్నారు. మొత్తం మీద, భారతీయుల బ్యాటింగుకు నిన్నటి రోజు గూడా చెడ్డరోజనే చెప్పాలి.

కైనింపా, మెరుపులాంటి 44 పరుగులు—తొమ్మిది బవుండరీలతో చేశారు. తరువాత సర్దేశాయ్ 95 నిముషాల్లో 26 పరుగులు చేశారు

బేగ్, పటౌడి, దురానీ 'స్ట్రాక్' ఆట చూసి ప్రాబర్న్ స్టేడియమ్‌లో క్రిక్కిరిసి ఉన్న ప్రేక్షకులు ఉప్పొంగిపోయారు. అయితే వారిలో ఒక్కరు తగినంత సేపు నిలబడి భారతదేశాన్ని మరక్షితమైన స్థితికి తీసుకుపోకపోయారు బేగ్, మొదట్లో కొంత సందిగ్ధంగా ఆడినా, తరువాత తరువాత ధీమాగా నిలబడి తాను చేసిన 42 పరుగుల్లో ఏడు బవుండరీలు కొట్టారు. పటౌడి 85 నిముషాలలోనే మూడు బవుండరీలు, ఒక 'సిక్స్'తో సహా 51 పరుగులు చేశారు.

ఈ ఘట్టంలో కుందరన్ రంగంలోకి దిగారు తప్పటికి భారతదేశం 217 పరుగులకే ఎనిమిది వికెట్లు పోగొట్టుకొని 91 పరుగుల అధిక్యంలో మాత్రం ఉంది. ఒక సమయంలో కుందరన్ గమక పోయి ఉన్నట్లయితే భారతదేశం నిన్ననే వోడిపోవలసింది.

9 వ వికెట్‌లో 95: భారత్ రికార్డు

ఈ తొమ్మిదవ వికెట్‌లో 95 పరుగులు లభించటం విజయా అదృష్టమనే చెప్పాలి. వెస్టిండీస్‌పై భారత్‌కు యిది రికార్డు. 1962 లో పోర్ట్ ఆఫ్ స్పెయిన్ వద్ద వాల్సన్ టెస్టులో పి ఆర్ ఉమ్రిగార్, ఆర్ జి. వద్‌కర్ణీ, 93 పరుగులు చేశారు. కుందరన్ 97 నిముషాల్లోనే 79 పరుగులు చేశారు. 16 బవుండరీలు.

ఆసియా ఈతపోటీలలో జపాన్‌కు 28 స్వర్ణపతకాలు

బాంకాక్, డిశంబరు 18 ఇక్కడ జరుగుతున్న ఆసియా క్రీడోత్సవాలలో నిన్న జపాన్, వివిధ రీతుల స్త్రీ, పురుషుల ఈత పోటీలలో 28 స్వర్ణపతకాలు కైవసం చేసుకుంది. బహుమతుల ప్రజలలో జపాన్ యింకా ఘనవిజయాన్ని యింతకు ముందెన్నడు సాధించి ఉండలేదు.

వాలీబాల్‌లో భారత్‌పై జపాన్ గెలుపు

వాలీబాల్ పోటీలో స్వర్ణపతకం ఖాయమనుకుంటున్న జపాన్ జట్టు, భారత్‌ను 36 నిముషాల్లో 15—5, 15—1, 15—0తో వోడించింది. దీనితో భారత్‌కు కనీసం కాంస్య పతకం అయినా లభించవచ్చునని యింతవరకు పెట్టుకొని ఉన్న ఆశ అడుగంటింది.

భారత్‌కు తిరిగి 4 వ స్థానం

మొన్న బాక్సింగ్‌లో స్వర్ణపతకం గెల్చుకొని జపాన్, దక్షిణకొరియాల తరువాత మూడవ స్థానానికి వెళ్లిన భారతదేశం మళ్లీ నాల్గవ స్థానానికి దిగజారిపోయింది. థాయ్‌లాండ్ నిన్న మూడు స్వర్ణపతకాలు కైవసం చేసుకొనటంతో భారత్‌కు యీ స్థితి ఎదురైంది.

భారతదేశానికి యిక ఒక్క పోటీలో మాత్రం స్వర్ణపతకం లభించవచ్చునని ఆశిస్తున్నారు ఒకవేళ దానిని గూడా గెల్చుకున్నప్పటికీ, యిప్పటికే ఎనిమిది స్వర్ణపతకాలు గెల్చుకొని ఉన్న థాయ్‌లాండ్‌ను మించిపోవటం అసంభవం.

పతకాల వివరాలు :

దేశం	స్వర్ణ	రజత	కాంస్య
జపాన్	69	45	23
దక్షిణకొరియా	9	12	15
థాయ్‌లాండ్	8	10	8
భారతదేశం	6	3	11
ఇరాన్	5	7	10
మలేషియా	5	4	6
తైవాన్	5	3	8
ఫిలిప్పీన్లు	2	14	24
ఇండోనేషియా	2	3	7
పాకిస్తాన్	2	3	7
సింగపూర్	0	5	1
దక్షిణవియత్నాం	0	1	5
సింహళం	0	0	3
బర్మా	0	0	1
హాంకాంగ్	0	0	0
అఫ్ఘనిస్తాన్	0	0	0
నేపాల్	0	0	0

గ్రామోద్యోగుల పట ప్రభుత్వ నిరాదరణ

భవిష్యత్కార్యక్రమ నిర్ణయానికి రాష్ట్రసంఘ అవసరసమావేశం

విజయవాడ, డిసెంబర్ 16. గ్రామోద్యోగులకు రాష్ట్రస్థాయిలో స్టాల్ కేటాయింపు స్థానం, వస్త్రతం పనిచేయుచున్న గ్రామోద్యోగులందరిని భాగం చేయుట గ్రామోద్యోగుల జీతభత్యాలు, భద్రతలు, విధులు ఆనందిగ్యంగా నిర్వహించే నవ గ్రామ్యాన్ని చేయుటంటంటి విషయాలలో ఎదురైన తీర్మానాలు, విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వం యింత వరకు వాటిపై ఎట్టి చర్య తీసుకోకపోవటం పట్ల తీవ్రవిరసన తెలుపుతూ, భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించ టానికి రాష్ట్ర సంఘ అత్యవసర సమావేశాన్ని విజయవాడలో డి.11—1—67, జరపనున్నట్లు నిన్నయిక్కడ జరిగిన ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించ బడింది.

ఈసత్యవసర సమావేశం జరిగేలోగా అన్నిజిల్లా, తాలూకా సంఘాల సమావేశాలు జరిపి తమ సూచనలు తీర్మానరూపంలో అందచేయవలసిందిగా కోరారు

వశ్చిమ గోదావరిజిల్లా మహాసభ—ది 30—12—66న తూర్పు గోదావరి జిల్లా 31వతేదీన, విశాఖపట్నంజిల్లా జనవరి 2వ, శ్రీకాకుళంజిల్లా 3వ తేదీన, నెల్లూరు 5వ, గుంటూరు 6వ, కృష్ణాజిల్లా 8వతేదీన తాలూకా మహాసభలు ఏర్పాటు అదేశాలు సూచించారు

గుంటూరు జిల్లా గ్రామ్యోద్యోగులు చాలామంది గ్రామోద్యోగులపై తట్టిరుద్ధంగా తీవ్రమైన కక్షదాన్యలు తీసుకున్నందుకు నిరసన తెలుపుతూ, యీవిషయమై వివరణ కోరింది తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

తీవ్రరూపందాల్చిన ఆహార సమస్యపట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వంవారు ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని అమలు చేసేందుకు తమ స్వాదియుర్వక సహకారాన్ని అందచేయటానికి తీర్మానించారు.

ఇండియన్ సైన్స్ అకాడమీ సభలు

ఈనెల 20 న మద్రాసు గవర్నర్ చే ప్రారంభం

మధుర, డిసెంబరు 15. ఇండియన్ సైన్స్ అకాడమీ 32 వ వార్షిక సభలకు యిక్కడ యీ నెల 20 వ తేదీన మద్రాస్ గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ ప్రారంభిస్తారు

మొదటి రోజు ఉత్సవానికి డా. సి. వి. రామన్ అధ్యక్షత వహిస్తారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు, మధుర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ టి. పి. మీనాక్షీసుందరంపిళ్లై విశ్వ విద్యాలయ వారితో మాట్లాడుతూ యీ సభలకు విదేశీయులతో సహా 70 మంది ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు హాజరవుతారన్నారు. వీరిలో భారత అణుసంస్థ అధిపతి డా. విక్రమసారాభాయి, డా మారి భగవంతం, డా. ఎం. జి. కె. మీనన్‌లు వున్నారు.

డిసెంబరు 22 వ శాస్త్రజ్ఞులకు స్థానిక మున్సిపాలిటీ పౌర సన్మానం చేస్తుంది.

ఓల్ మోయర్స్ రాజీనామా

అమెరికా అధ్యక్షుని పత్రికా వ్యవహారాల కార్యదర్శి

వాషింగ్టన్, డిసెంబర్ 15 : అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్‌కు పత్రికా వ్యవహారాల కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ బిల్ మోయర్స్ తన పదవికి రాజీనామాయిచ్చారు

శ్రీ మోయర్స్ న్యూయార్క్‌లో ఒక దినపత్రికకు ప్రచురణకర్తగావుండాలని సంకల్పించారు.

చక్కెర పరిశ్రమ వేతన నిర్ణయసంఘ సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15 చక్కెర పరిశ్రమ ద్వితీయవేతన నిర్ణయ సంఘ సమావేశం డిసెంబరు 28వ తేదీ నుండి 30వ తేదీవరకు బొంబాయిలో జరుగుతాయి

పరిశ్రమకు సంబంధించిన సాధారణ సమస్యలపై యజమానుల కేంద్రసంస్థల అభిప్రాయాలు, తాత్కాలికభర్యకోసం—సిబ్బంది వ్యక్తం చేస్తున్న కోరికలు వేతన సంఘం సమావేశాలలో పరిశీలిస్తుంది

జాతీయ చక్కెరమిల్లు కార్మికుల సమాఖ్య, హిందూమజ్దూర్ సభ పాల్గొనకూడా పేరొన్నవారి

సమావేశం డిసెంబరు 28వతేదీ ఉదయం 11గంటలకు బొంబాయి పోర్టుట్రస్టు భవనంలో ప్రారంభమవుతుంది

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీన్యాయమూర్తి శ్రీకె శ్రీమన్నారాయణ అధ్యక్షతన 1965సంవత్సరం మాసంలో కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది యజమానుల తరపున కె. పి. వైదియర్, వి వి రమణ, కార్మికుల తరపున శ్రీయుతులు కాశీనాథ్‌పాండే (పిర్జమెంటు సభ్యుడు) (బజాకోర్‌శాస్త్రి ఇందులో సభ్యులుగా ఉన్నారు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. ఎస్ పండారీ, ప్రొఫెసరు ఆర్. బాలకృష్ణ స్వతంత్రసభ్యులు.

వియత్నాం సమస్యపై ఫ్రాన్స్ అమెరికాల భేదాభిప్రాయాలు

జనరల్ డిగాల్-డీన్‌రస్క్‌ల చర్చలలో వెల్లడి

పారిస్, డిశంబరు 18 అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్, ఫ్రెంచి అధ్యక్షులు జనరల్ డిగాల్‌తో గత బుధవారం వియత్నాం గురించి చర్చించారు కాని యిద్దరూ భేదించినట్లు అమెరికా అధికారవర్గాలవారు అన్నారు.

వియత్నాం విషయంలో అమెరికాకు కొన్ని ప్రయోజనాలు, బాధ్యతలున్నాయనీ, ప్రస్తుతం అటువంటివేమీ లేవని శ్రీ రస్క్ జనరల్ డిగాల్‌కు స్పష్టంగా చెప్పినట్లు యీ వర్గాలు వెల్లడించాయి అదేగాక అమెరికా యీ వందల్రంగా కొన్ని ఒప్పందాలు చేసుకుని వున్నదని కూడా శ్రీ రస్క్ అన్నారు.

ఉక్షిణ వియత్నాం విమోచన సంస్థ హెచ్చరిక

ఇది యిలా వుండగా ఉత్తరవియత్నాంపై అమెరికా విమానదాడులను యింకా కొనసాగించే పక్షంలో, అమెరికాపై యింకా పెద్ద దెబ్బతీస్తామని దక్షిణవియత్నాం విమోచన సంస్థ హెచ్చరించినట్లు హనోయ్ వార్తాసంస్థ ప్రసారం చేసింది.

"అమెరికా గనుక దాడులను ఉధృతం చేసే పక్షంలో ఉత్తర, దక్షిణవియత్నాంలో రెండింటిలోనూ అమెరికా పని నష్టపోతాం. దక్షిణ వియత్నాంలో 140 లక్షల ప్రజలనే జయించలేని అమెరికా, ఉత్తరవియత్నాంలో 300 లక్షల ప్రజలను లొంగదీయగలడం అసంభవం అమెరికా దుష్ప్రచార వర్యాలు మొత్తం వియత్నాం జాతి మరింత సమైక్యం గావడానికే తోడ్పడినాయి" అని యీ సంస్థ ప్రకటించింది

దినేష్‌సింగ్‌తో హనోయ్ దౌత్యప్రతినిధి చర్చలు

న్యూఢిల్లీలో ఉత్తరవియత్నాం కాన్సుల్—జనరల్ శ్రీ మగుయెన్ హోవా విన్న భారత విదేశాంశాఖ సహాయమంత్రి దినేష్‌సింగ్‌ను కలుసుకొని హనోయ్ పౌర ప్రాంతాలపై అమెరికా విమానదాడుల పట్ల తమ దేశం ఆందోళనను వివరించారు. అమెరికా చర్య "ప్రమాదకరమైనది" అని శ్రీ సింగ్ అన్నట్లు తెలుస్తోంది.

హనోయ్‌పై దాడి: అమెరికా వివరణ

ఈ నెల 13, 14 తేదీలలో ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాలు దాడులు జరిపిన వందల్రంలో భూమి మీద మంచి హనోయ్ రాకెట్లు ప్రయోగించబడినవి, ఆ పట్టణం వష్టలకు గురైనట్లు వాషింగ్టన్‌లో అమెరికా అధికారులు వివరించారు. ఆ రెండు రోజులలోను అమెరికా విమానాలను ప్రతిఘటించటానికి హనోయ్ దాదాపు 100 రష్యా నిర్మాత రాకెట్లను ప్రయోగించినట్లు వీరు చెప్పారు

నవంబరులో బియ్యం గోధుమల ధరలు

జాతీయ కన్స్యూమర్ సర్వేను పరిశీలించి

హైదరాబాద్, డిసెంబర్ 16. బియ్యం, గోధుమలు, గోధుమపిండాల ధరలు 1966 నవంబరులో అక్టోబరులోవున్నమాదిరిగానే వున్నాయి.

గత మాసంలతో పోలిస్తే వస్తుల ధరలు కొద్దిగా పెరిగాయి మామూలధర కొంచెం తగ్గింది. బెల్లంధర వివరీతముగా పెరిగింది. మిర్చిధర ఇంకా పెరుగుతూ వుండగా, నల్లుధరకూడా మెల్లగా పెరుగుతున్నట్లు నేషనల్ కన్స్యూమర్ సర్వేనివారిదర్శనాల్ద్వారా వెల్లడిఅవుతోంది.

మార్కెట్టులో కనుగడ్డు లేనేలేదు. మిన వస్తువులో రు2 30లు అమ్ముతోంది.

"రూపాయిబియ్యం తగ్గించిన తరువాత వస్తువధరలు పెరిగాయి. మామూలబియ్యం మార్కెట్‌లోకి రావడంవలన అయివుండవచ్చు ఈనెలలోమాత్రం మామూలధరలు కొంచెం తగ్గాయి. వస్త్రతువుధరలకు వ్యవసాయదారులు వేరుశనగను విడుదల చేయక పోయినా, స్టాకిస్టులు నరుకును బిగపట్టినా మామూలధరలు మరల పెరగవచ్చును.

ధాన్యానికి హెచ్చుధరను ప్రభుత్వము ప్రకటించినందున బియ్యం ధరలు పెరుగవచ్చును నవ్వబియ్యం వంటదార, తనుగువ్వు, గోధుమపిండాలకు ప్రభుత్వమువారు అప్పుడే ధరలను హెచ్చించారు జీవనమూల్యం ధోరణిలో అధికం అవుతున్నట్లు జీవితావసర వస్తువులధరలను ఈస్థాయిలోనైనా నిలబెట్టక పోతే వాడకం దార్లజీవితము దుర్భరమవుతుందని" పరిశీలనా నివేది తెలుపుతోంది.

విజయవాడలో మురికివేటల నిర్మూలన

కేంద్రంచే రు. 7 లక్షలు రాష్ట్రంచే రు. 1 లక్ష మంజూరు

విజయవాడ, డిసెంబర్ 16 విజయవాడ పట్టణంలోని మురికివేటలలోని పేద వారికి ఇళ్లస్థలాలను, మంచినీరు మున్సుగు పారుదలను కలుగజేసేందుకు తమపట్టణపుర పాలకసంస్థానికి భారతప్రభుత్వం రు 7లక్షలు, రాష్ట్ర ప్రభుత్వము రు. 1లక్ష మంజూరు చేసింది

ఈమొత్తాలను వచ్చే మూడు నెలల్లోను ఖర్చుచేయడానికిగాను పురపాలకసంఘం తగు చర్యలను తీసుకొంటుంది

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డాక్టర్ కె ఎల్. రావు మాట్లాడుతూ పై మొత్తాలను మంజూరు చేశారు.

గాంధి స్మారక గ్రంథాలయ భవనం

గాంధి పర్వతంపై 24 న ప్యారిలాల్ చే శంకుస్థాపన

విజయవాడ, డిశంబరు 14 : ఇక్కడి గాంధి పర్వతం మీద గాంధి స్మారక గ్రంథాలయానికి ఈ నెల 24 వ తేదీన శంకుస్థాపన జరుగుతుంది. శ్రీప్యారిలాల్ శుచవిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ గాంధి స్మారక నిధి కార్యదర్శి శ్రీ కోదాటి నారాయణరావు ప్రకటిస్తున్నారు.

ఈ గ్రంథాలయం 550 అడుగుల ఎత్తుగల గాంధి పర్వతంపైన 52 అడుగుల ఎత్తులో నిర్మింపబడే మూడవ అంతస్తుకు 100 అడుగుల దిగువన నిర్మింపబడుతుంది. ఈ గ్రంథాలయ భవనానికి రెండు అంతస్తుల కట్టడాలకు ఇదివరకే స్థానములు తయారు చేయబడ్డాయి. క్రింది అంతస్తులో గ్రంథాలయం పై అంతస్తులో పటవాలయం నిర్మాణం చేయబడుతాయి. ఈ భవన నిర్మాణానికి మొత్తం 2 వ్వర లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

గాంధి పర్వతం పైన రూపొందింపబడే యాత్రాస్థానికి మొత్తం 20 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. గాంధి పర్వతంపై చెట్లు నాటే పని గడ దశ కార్యక్రమానికి ఈ నెల 24 వ తారీఖున కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి సుశీలా నయ్యర్ ప్రారంభోత్సవం చేస్తారు

ఈ సందర్భంలో కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తదితర ప్రముఖులు ప్రసంగిస్తారు.

ఈ పర్వతం పైన మొక్కలు నాటే మొదటి దశ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, రెండవ దశకు శ్రీ ఆర్. ఆర్. దివాకర్, మూడవ దశకు శ్రీ యు ఎన్. దేబర్ ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే.

అచ్చమాంబస్మారకఆర్పనేజి

గుణదల గ్రామంలో డాక్టర్ కొమర్

గోవధ నిషేధం సమస్య:

రాష్ట్రముఖ్యమంత్రులతో త్వరలో కేంద్రం చర్చలు

పూరీ శంకరులకు వ్రాసిన లేఖలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పూరీశంకరులకు వ్రాసినలేఖలో "గోవధనిషేధం సమస్యపై కేంద్రప్రభుత్వం త్వరలోనే రాష్ట్రముఖ్యమంత్రులతో చర్చలు జరుపుతుంది" అని చెప్పారు.

తమలేఖను విన్న యిక్కడ పత్రికలవారికి విడుదల చేశారు. పూరీశంకరులకు ప్రధాని లేఖలో ఆయింకాయిలావున్నది. "గోవధ నిషేధం సమస్యపై శాంతియుతంగా పరిశీలన జరపవలసి, సర్వసారం అభిప్రాయాలను తెలియజేసుకోవడానికి అనువుగా ఉద్విక్తరహిత ప్రశాంత వాతావరణం అత్యంతావశ్యకమని మీరు అంగీకరిస్తారు. గోవధ నిషేధంగురించి రాజ్యాంగంలో ఒక సూత్రం పొందుపరచబడివున్నది. పాలకాష్ట్రాలు యీవందర్భంగా చర్చలు తీసుకొన్నాయికూడా. కేంద్ర పాలిత ప్రాంతాలలో పైతం యిందుకు అనుగుణంగా చర్యలు తీసుకొన్నాం. మిగిలిన రాష్ట్రాలలో కూడా ఈవిషయమై శాసనాలు చేసేందుకు కేంద్రం రాష్ట్రాలను కోరింది."

ప్రధానమంత్రి తమలేఖలో ఉత్తరప్రదేశ్ బీహార్‌లలో దుర్భిక్ష పరిస్థితి గురించికూడా ప్రస్తావించారు. అక్కడ లక్షలసంఖ్యలో ప్రజలు, పశువులు దుర్భిక్షానికి గురైనప్పుడు వారికిసహాయం అందజేసేందుకు సర్వతోముఖమైన ప్రయత్నాలు అవసరమని వివరించారు.

నాగాసమస్యపై రాజకీయ చర్చలు

వచ్చేనెల మధ్యలో జరుగవచ్చునట

కోహిమా, డిశంబరు 18 నాగాలాండ్ సమస్యకు సంబంధించిన రాజకీయ చర్చలు భారతప్రభుత్వ ప్రతినిధులకు, అజ్ఞాతనాగ నాయకులకు మధ్య వచ్చేనెల మధ్యలో జరుగవచ్చునని తెలుస్తోంది.

సమావేశం స్థలం, తేదీలను గురించి యిప్పుడు పరిశీలనలో వున్నది.

ప్రస్తుత మానవల ప్రకారం యీ చర్చలు కోహిమాకు సమీపంలోనున్న అజ్ఞాతనాగ నాయకుల శిబిరం చెడిమా వద్ద జరుగవచ్చునని తెలుస్తోంది క్రితంసారి ఉభయుల మధ్య సమావేశం ఢిల్లీలో జరిగింది.

ఇది యిలా వుండగా నాగభూమి రాజకీయ సమస్య విషయమై చర్చలు జరుగుతున్నందున, వచ్చే సాధారణ ఎన్నికలకు సంబంధించి నాగాల్యాండ్‌లో లోకసభ స్థానానికి ఎన్నికలు నాయిదా వేయాలని అజ్ఞాత నాగానాయకులు కేంద్రప్రభుత్వాన్ని కోరారు ఈ ఏడాది మేనెలలో జరిగిన నాగాల్యాండ్ శాసనసభ మధ్యంతర ఎన్నికలను అజ్ఞాతనాగులు బహిష్కరించి వున్నారు

నాగాలాండ్ చతుర ప్రణాళిక

మ్యాడిల్లి, డిశంబరు 18 నాగాల్యాండ్ నాలుగవ ప్రణాళిక పెట్టుబడిని రు 30 కోట్లుగా నిర్ణయించారు.

ప్రణాళికామంత్రి శ్రీ అశోక్‌మెహతా, నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ టి అంగామాల చర్చల అనంతరం యీ నిర్ణయం జరిగింది.

ఈ చర్చలకు నాగాలాండ్ ప్రణాళిక, ఆర్థిక మంత్రి శ్రీ హెూకిషేసేమా, వ్యవసాయ, పరిశ్రమలమంత్రి శ్రీ విటెన్ జమీర్, సీనియర్ ఉద్యోగులు కూడా పాలుపంచారు.

నాగాలాండ్ వాటువ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం యివ్వటం జరిగింది.

ఈ నెల 15 న న్యూఢిల్లీలో భారత నౌకా దినోత్సవంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పాల్గొన్నారు. ఆమెకు కుడివున్నవారు భారత నౌకాదళాధ్యక్షుడు వైస్ అడ్మిరల్ ఎ. కె. చటర్‌జీ ఆయన సతీమణి శ్రీమతి మదోని చటర్‌జీ.

పశ్చిమరైల్వేలో ప్రమాదం:

మృతుల కుటుంబాలకు గాయపడిన వారికి నగదు సహాయం

మృతుల సంఖ్య 15 కు పెరుగుదల

బొంబాయి, డిసెంబర్ 18 పశ్చిమ రైల్వేపై తదితరాలు ఎక్స్‌ప్రెస్ ఖాండేరా—భాట్‌గామ్ మధ్యజరిగిన రైలు ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రు500, క్షతగాత్రులకు కలలాక రు300 మంజూరు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు

ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులలో ఒకరు మరణించారు దీనితో మృతుల సంఖ్య 15 అయింది

ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు, క్షతగాత్రులకు రాష్ట్రపతి డా రాధాకృష్ణన్, రైల్వేమంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ సంతాపం వెల్లడించారు

ప్రమాదస్థలానికి వెళ్లిన పశ్చిమ రైల్వే సీనియర్ ఉద్యోగి ఒకరు రైల్వేబోర్డుకు ఒక వివేదికను పంపారు. దానివిలమనురించి రైలుపట్టాలు పగిరిపోయివున్నట్లుతెలంగా ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది.

రైల్వేరక్షణకు సంబంధించి ఆడిటు కమిషనర్ ప్రమాదం విషయమై నేడు విచారణ ప్రారంభించారు.

రైల్వేమంత్రి శాస్త్రీగారు ఢిల్లీనుంచి, పశ్చిమరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్ ఎస్ మూర్తి హుటాహుటిని ప్రమాద స్థలానికి వెళ్లారు

నూరత్—భూసవల్ స్టేషన్లమధ్య యింకా పరవారి రాకపోకలు నిలిచివున్నట్లు తెలుస్తోంది

ప్రమాదం వివరాలు

విన్నటిప్రమాదంలో 13మంది అక్కడికక్కడే మరణించారు గాయపడినవారిలో ఒకరు ఆసుపత్రిలో చేర్చినవెంటనే మరణించారు ఆసిమ్మట మరికొంత సేపటికి మరణించారు

పశ్చిమ రైల్వేజాగోల్ ఎక్స్‌ప్రెస్ ఆదివారం మధ్యాహ్నం 6 గంటలు కన్నా తప్పాయనీ, అయితే మూడు తల్లక్రిందులై పోయాయని తెలుస్తోంది.

ప్రమాదానికి విషయం తెలియగానే నూరత్, భుసావల్, బల్సార్ నుండి వైద్యులు, అవసరమైన మందులతో ప్రత్యేక రైళ్లు ప్రమాద స్థలానికి బయలుదేరి వెళ్లాయి బాగా గాయపడినవారిని వివిధ ఆసుపత్రులకు తరలించారు

బొంబాయి నుంచివెళ్లిన చీఫ్‌మెడికల్ ఆఫీసరు, సీనియర్ రైల్వే ఉద్యోగులు సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు

మృతుల బంధువులు ప్రమాదం జరిగిన నవసూర్‌కు వెళ్లేందుకు రైల్వే అధికారులు పాస్‌లు యిస్తున్నారు

ప్రధాని నిధికి విరాళాలు, ఆదాయపు పన్నులో మినహాయింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: ప్రధాన మంత్రి కరువుబాధితుల సహాయ నిధికి విరాళాలిచ్చేవారికి ఆదాయపు పన్నులో మినహాయింపువ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది.

నిధికి రు250 అంతకుమించి విరాళాలిచ్చేవారికి ఈ మినహాయింపు లభిస్తుంది. దీనికి గరిష్ఠ పరిమితిలేదు జాతీయ రక్షణనిధి, వ్రణోపశమనకనిధి, విషయంలో చూపిన పౌకర్యం వంటిదే ఇది.

దుర్భిక్షప్రాంతాల సహాయనిధికి విరాళాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16. ప్రధాన మంత్రి ఏర్పాటు చేసిన, దుర్భిక్ష ప్రాంతాల సహాయ నిధికి యిక్కడి విదేశీ పత్రికా విలేకరులు రు 5 వేలు విరాళంగా యిచ్చారు.

ఈ మొత్తానికి "చెక్కు"ను, విదేశీలేఖరుల సంఘాధ్యక్షుడు డా. మిరోస్లావ్ పావ్లుస్కీ నేటి ఉదయం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి అందజేశారు.

ఈ నిధికి రు 10వేలు విరాళంగా యిచ్చేందుకు హోస్టేట పురపాలక సంఘం ప్రత్యేక సమావేశం తీర్మానించింది ప్రధాని శ్రీమతి గాంధి [illegible] సమయంలో హోస్టేట్ వచ్చిన సమయ యీ మొత్తమును ఆమెకు అందజేశారు.

బీహార్ క్షామ బాధితులకు సహాయము అందు వలసినదిగా ప్రజలకు బీహార్ సహాయ సంఘాధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు.

ఆరు రాష్ట్రాల్లో జాతీయ ఐక్యసంఘటన ఏర్పాటు

హిందూ మహాసభ, రామరాజ్య పరిషత్, ఆర్యసమాజ్ నాయకుల నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 18. ఆరురాష్ట్రాలలో వచ్చే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేందుకు "జాతీయ ఐక్యసంఘటనను" ఏర్పాటు చేయడానికి హిందూమహాసభ, రామరాజ్య పరిషత్, ఆర్యసమాజ్ షెడ్యూల్డ్ సాధు సమాజ నాయకులు నిర్ణయించారు.

ఈ ఐక్యసంఘటన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, హర్యానా రాష్ట్రాలలో పోటీచేస్తుంది.

స్వామికరపాత్రజీ ఈవిషయాన్ని ఇక్కడ పత్రికాసమావేశంలో ప్రకటిస్తూ స్వామిపూర్ణానంద్‌జీ, స్వామి విరంజన్‌దేవతీర్థ, పూరీ శంకరాచార్యవంటి మతనాయకులు ఆశీర్వాదంతో ఈసంఘటన ఏర్పాటు జరుగుతున్నదన్నారు.

20సంవత్సరాలకాంగ్రెసు పాలనను అంత మొందించడం దివిఃక్ష్యంగా పెట్టుకున్నారు. బ్రిటిషర్లకంటే కాంగ్రెసుప్రభుత్వం మన ప్రాచీన సంస్కృతి తిరిగి పాత కళ్లించడవని, ప్రజాస్వామ్యం వాటమయ్యే ప్రమాదంఏర్పడిందన్న భావం కల్గించేంతటి ఆసంతృప్తి ప్రజలలో వ్యాపింపజేసినదని స్వామికరపాత్రజీ ఆరోపించారు

ఐక్యసంఘటనకార్యవర్గంలో స్వామి ప్రభోధానంద, స్వామిరామేశ్వరానంద, ప్రకాశ్‌వీర్‌శాస్త్రి వి జి దేశాండే, రాజకుమారి ప్రభావతిరాజా రామ్‌సింగ్, గురుదత్ తతుర్వేది, విశ్వనాథ్‌లగర్వాల్ ప్రభృతులు ఉన్నారు.

పదవీకాలంలో మంత్రుల ఆర్జన

బహిరంగ విచారణ జరపాలని లిమాయే

పాట్నా, డిసెంబర్ 15: తమ పదవీకాలంలో మంత్రులు ఆర్జించిన ఆస్తులవిషయమై బహిరంగ విచారణ జరపాలని పార్లమెంటు సోషలిస్టు సభ్యుడు శ్రీ మధులిమాయే నిన్న యిక్కడ సూచించారు.

ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, కాంగ్రెసు దేశంలో ప్రజా జీవితాన్ని కలుషితగావించిందనీ, బలప్రయోగంద్వారా ప్రజావాణిని అణచివేయాలని ప్రయత్నిస్తున్నదనీ అన్నారు.

ముజఫర్‌పూర్‌లో పోలిసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలన్న సూచనను శ్రీ లిమాయే బలపరచారు.

లోక్‌సభకు మాంఘీర్ నుంచి పోటీ

వచ్చే ఎన్నికలలో శ్రీ లిమాయే బీహార్‌లోని మాంఘీర్‌నుండి పోటీ చేయాలని ఆరు పార్టీల ఐక్య సంఘటన నిర్ణయించింది.

ఐక్యసంఘటన వచ్చిన 247 శాసనసభ స్థానాలకు, 37 లోకసభ) స్థానాలకు పోటీచేసే అభ్యర్థుల జాబితాను నిన్న విడుదల చేశారు.

ఈ ఐక్య సంఘటనలో సంయుక్త సోషలిస్టుపార్టీ, అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, జార్ఖండ్‌పార్టీవర్గం, సోషలిస్టు యూనిటీ సెంటర్ భాగస్వాములుగా ఉన్నాయి.

అగ్నిప్రమాదంలో ఏడుగురు బిడ్డల దుర్మరణం

న్యూయార్క్, డిసెంబరు18 రెండు అమెరికా నగరాలలో నిన్న సంభవించిన ఘోరఅగ్ని ప్రమాదాలలో ఏడుగురుబిడ్డలు దుర్మరణం పాలైనారు.

పిట్స్‌బర్గ్ ప్రమాదంలో నలుగురు, న్యూయార్క్ ప్రమాదంలో ముగ్గురు శిశువులు తుర్మరణించినట్లు అధికారులు వెల్లడించారు.

మద్రాసులో ప్రధాని ఎన్నికల పర్యటన

మద్రాసు, డిసెంబర్ 16: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జనవరి మొదటి వారంలో మద్రాసులో ఎన్నికల పర్యటన జరుపుతారు.

జనవరి 5వ తేదీ మధ్యాహ్నం ప్రధాన మంత్రి మద్రాసునగరం చేరుకుంటారు.అరోజే మద్రాసు చుట్టుపక్కల కర్మాగారం, మహాబలిపురంలో కర్మాగార నిర్మాణపు పనులకు ప్రారంభోత్సవం జరుపుతారు.

6, 7 తేదీలలో మధురాసు రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో పర్యటన జరిపి, 8వతేదీ సాయంత్రం ఆనరంముఖ్యమంత్రి శ్రీ మోహన్ ఉదయం ఢిల్లీకిరిగి ప్రయాణమై వెడతారు.

పత్రికా రంగంలో గుత్తస్వామ్యం

పరిశీలనకు ప్రథమస్థానం: ప్రెస్‌కౌన్సిల్ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 14: వార్తా పత్రికారంగంలో గుత్తస్వామ్యం బలపడానికి లేదా యాజమాన్యం కేంద్రీకృతం కావడానికి దారితీసే పరిస్థితులు పరిణామాలు గురించి పరిశీలించడానికి ప్రథమస్థానం ఇవ్వదలచామని ప్రెస్ కౌన్సిల్ ప్రకటించింది.

యదార్థ సమాచార సేకరణకు వీడుగురు సభ్యులతో ఒక సంఘాన్ని నిన్న ఏర్పాటు చేసింది కౌన్సిల్ ప్రథమ సమావేశం నిన్ననే ముగిసింది.

పత్రికా స్వాతంత్ర్య రక్షణ, పత్రికా రచనలో ఉన్నత ప్రమాణాలను నిలబెట్టడం, తమ ప్రధానమయిన విధిగా భావిస్తున్నట్లు తీర్మానంలో తెలిపింది.

ప్రజలకు ప్రయోజనము, ప్రాముఖ్యము గల వార్తల వస్తువులు— వ్యాప్తిని పరిమితం చేసే ఏ పరిణామాన్నయినా సమీక్షించవలసిన కూడా పేర్కొన్నది. పత్రికారచనకు ఖచ్చితమయిన మార్గాలు నిర్ణయించడం అసాధ్యమా కాదు, సాధ్యమూకాదని స్పష్టం చేసింది — పీర్యదులను పరిష్కరించడంలో ఇతర దేశాలలోనివలె క్రమంగా ఇక్కడ కూడా ఆయా సందర్భాలు— సంఘటనల క్రోడీకరణ జరిపించాలని నిర్ణయించింది.

మూడు నెలలకొకసారి సమావేశమవ్వాలని నిర్ణయిస్తూ, విధి నిర్వహణ సంఘాలు మూడింటిని నెలకొల్పింది. శాశ్వత కార్యస్థానం ఢిల్లీలో ఏర్పరచాలని తీర్మానించింది,

రాజస్థాన్‌లో ఎగువసభ

జైపూర్, డిసెంబర్ 15: రాజస్థాన్‌కు ఎగువసభ (శాసనమండలి) ఏర్పాటుచేయడం అవసరమని రాష్ట్రమంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థనను పంపనున్నట్లు మంత్రివర్గ సమావేశం అనంతరంముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా పత్రికావారికిచెప్పారు.

ఏజెంట్లు కావలెను

సూపర్ ఫాస్ఫేట్ మరియు కాల్షియం నల్ఫేట్ కొనుటకు అమ్ముటకు ఏజెంట్లు కావలెను.

: వివరములకు దయచేసి వ్రాయండి :

సౌత్ ఇండియా కెమికల్స్,
2/F, ఎ. ఓ. సి. కాలనీ, కోడంబాక్కం, మద్రాసు-24.
ఫోన్ నెం.: 41680

లాభదాయకం అధునాతనం అయిన చిన్నతరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగానూ, పనులు పరిశ్రమగానూ లేదా పరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు 'అధునాతన కుటీరపరిశ్రమలు' అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి లాభదాయకమైన ఆధునిక పరిశ్రమలు, ముడిసరుకులు దొరుకుచోట్లు, యంత్రాలను నాణ్యతా పద్ధతిని తెప్పించుకోవడం, లాభ పరిశ్రమలకు ప్రభుత్వసహాయం పొందే రాయితీలు వివరాలు వున్నాయి. 960 పుటలు; 350 బొమ్మలు; గుడ్డ బైండ్ ప్రతిధర రూ. 15-50, తపాలా ఖర్చు రూ. 1-85 ఇతర భాషలు : ఇంగ్లీష్, మరాఠీ రూ. 15-50; హిందీ రూ 14-50; గుజరాతీ, కన్నడం, మలయాళం, తమిళం, కన్నడం రూ 13:

COTTAGE INDUSTRY (NA-42) P. B. 1262 Behind Recruitmg office, Near Red Fort, Jamuna Road, Delhi-6 Telephone 262535.

విశ్వవిద్యాలయ విద్య అభివృద్ధి

వైస్‌ఛాన్సలర్లకు డా. వి. కె. ఆర్ వి. రావు హితవు

న్యూఢిల్లీ, డిశంబరు 16 భారతదేశానికి పరిమితంగా ఉన్న పరిమితమైన దృష్ట్యా అనుకూలమైన, ఆవాస్తవికమైన కోర్కెలు ఏవీ కోరకుండా విశ్వవిద్యాలయ విద్యను అభివృద్ధిపరచవలసిందిగా కృషి చేయవలసినదిగా ప్రణాళికాసంఘం సభ్యుడు డా. వి. కె ఆర్ వి రావు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను కోరారు,

జనాభా, వృద్ధి, జాతీయ ఆదాయము పెరుకు ఉత్పత్తుల కంటె, విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలలు, అధ్యాపకులు ఉపాధ్యాయుల విస్తరణ మూలి అనేక రెట్లు అధికంగా ఉన్నదని అంతర్విశ్వవిద్యాలయ బోర్డు 42 వ వార్షిక సమావేశపు ప్రారంభోత్సవం జరుపుతూ డా. రావు వెల్లడించారు.

కళాశాలల్లో టీచర్ తరగతులకు తక్కువ సంఖ్యలకు కేటాయించి ప్రత్యేకకరణకు ప్రోత్సాహం అవకాశాలను పెంచుటం దారా డా రావు సూచించారు.

అధ్యాపకులలోను, విద్యార్థులలోను విజ్ఞానాభివృద్ధి వల్ల, ఆసక్తిని రేకెత్తించవలసినదిగా బి వి జెసన్ అవకాశాలను పెంచుటం దారా

నాగాసమస్యపై రాజకీయ చర్చలు

వచ్చేనెల మధ్యలో జరుగవచ్చునట

కోహిమా, డిశంబరు 18 నాగాలాండ్ సమస్యకు సంబంధించిన రాజకీయ చర్చలు భారతప్రభుత్వ ప్రతినిధులకు, అజ్ఞాతనాగ నాయకులకు మధ్య వచ్చేనెల మధ్యలో జరుగవచ్చునని తెలుస్తోంది.

సమావేశం స్థలం, తేదీలను గురించి యిప్పుడు పరిశీలనలో వున్నది.

ప్రస్తుత మానవల ప్రకారం యీ చర్చలు కోహిమాకు సమీపంలోనున్న అజ్ఞాతనాగ నాయకుల శిబిరం చెడిమా వద్ద జరుగవచ్చునని తెలుస్తోంది క్రితంసారి ఉభయుల మధ్య సమావేశం ఢిల్లీలో జరిగింది.

ఇది యిలా వుండగా నాగభూమి రాజకీయ సమస్య విషయమై చర్చలు జరుగుతున్నందున, వచ్చే సాధారణ ఎన్నికలకు సంబంధించి నాగాల్యాండ్‌లో లోకసభ స్థానానికి ఎన్నికలు నాయిదా వేయాలని అజ్ఞాత నాగానాయకులు కేంద్రప్రభుత్వాన్ని కోరారు ఈ ఏడాది మేనెలలో జరిగిన నాగాల్యాండ్ శాసనసభ మధ్యంతర ఎన్నికలను అజ్ఞాతనాగులు బహిష్కరించి వున్నారు

నాగాలాండ్ చతుర ప్రణాళిక

మ్యాడిల్లి, డిశంబరు 18 నాగాల్యాండ్ నాలుగవ ప్రణాళిక పెట్టుబడిని రు 30 కోట్లుగా నిర్ణయించారు.

ప్రణాళికామంత్రి శ్రీ అశోక్‌మెహతా, నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ టి అంగామాల చర్చల అనంతరం యీ నిర్ణయం జరిగింది.

ఈ చర్చలకు నాగాలాండ్ ప్రణాళిక, ఆర్థిక మంత్రి శ్రీ హెూకిషేసేమా, వ్యవసాయ, పరిశ్రమలమంత్రి శ్రీ విటెన్ జమీర్, సీనియర్ ఉద్యోగులు కూడా పాలుపంచారు.

నాగాలాండ్ వాటువ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం యివ్వటం జరిగింది.

జామీనుపై రాజేశ్వరరావు విడుదల

పాట్నా, డిసెంబర్ 17: బీహారులో లంచాన్ని చేయబడిన మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ రాజేశ్వరరావును మరో ఇద్దరిని ఒక్కొక్కరికి 100 రూపాయల జామీనుపై విడుదల చేయాలని పాట్నా హైకోర్టు డివిజన్ బెంచ్‌వారు తీర్పు చెప్పారు

ముజఫర్‌పూర్‌లో పోలిసు కాల్పులు జరిగిన మరునాటిరోజు శ్రీ రాజేశ్వరరావు తదితరులు అచ్చటకు వెళ్లగా వారిని పోలీసులు అరెస్టుచేశారు వారిని 5 వేల రూపాయిల జామీనుపై విడుదల చేయాలని సబ్‌డివిజనల్ అధికారు ఉత్తర్వు చేశారు. సబ్‌డివిజనల్ అధికారి ఉత్తర్వును హైకోర్టు రద్దు చేసింది

సంత్ ఫతేసింగ్ నిరాహార దీక్ష:

పరిణామాలపై ఢిల్లీ వైఖరి: శాంతి భద్రతల ఏర్పాట్లు పూర్తి

న్యూఢిల్లీ, డిశంబర్ 18 - అకాలీనాయకుడు సంత్‌ఫతేసింగ్ నిర్వాహారదీక్షబూనడం వల్ల పుత్పన్నమయ్యే పరిస్థితి విషయంగురించి యిక్కడి విధాన నిర్ణయాలకు సంబంధించి ఎలాంటి చర్చ జరుగలేదు.

పంజాబ్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు ఏర్పాట్లు చేయడం పూర్తి చేసినకేంద్ర ప్రభుత్వం యిప్పుడు పరిస్థితిని గమనిస్తున్నది. అకాలీ నాయకుని కోర్కెల విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమీ మారలేదు. సంత్ ఫతేసింగ్ పంపిన సమాధానంలేక విన్నపాత్రి ప్రధాని చేరలేదు. నిరాహారదీక్షబూనవలదని, ఆత్మాహుతి చేసుకోవలదని ప్రధాని శ్రీమతి గాంధి అకాలీ నాయకునికి విజ్ఞప్తిచేసివున్నారు.

విన్న అమృతసర్‌లో స్వర్ణదేవాలయం ఆవరణలో జరిగిన అకాలీ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సంత్‌ఫతేసింగ్ తన కోర్కెలను పునరుద్ఘాటించారు.

అకాలీ నాయకుని బెదిరింపుకు ప్రభుత్వం లొంగదని, అతని కోర్కెలను పరిశీలించదని, సంత్ చర్యవలన ఏర్పడిన పరిస్థితి— సమస్యలను నిష్పక్షపాతముగా పరిశీలించేందుకు అవలోధమే కాగలదని, ఎలాంటి పరిస్థితులలో నైనాసరే శాంతి భద్రతల కాపాడటమేప్రభుత్వము తనప్రధాన కర్తవ్యముగా పెట్టుకున్నదని అధికారవర్గాలవారు చెప్పారు.

శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ యింకా తుపాకులను స్వాధీనం చేయలేదని, 400 ఈటెలు, తుపాకులు పేకరించి స్వర్ణదేవాలయములో వుంచారని యిక్కడికిఅందిన వార్తలమట్టి తెలుస్తున్నది. తుపాకులు పైప్రజల రద్దుపరుస్తూ, అమృతసర్ జిల్లా మేజిస్ట్రేటు చేసిన ఉత్తర్వుపై, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటి కార్యదర్శి శ్రీ గ్యాని మోహిందర్‌సింగ్ జలందర్ కమిషనర్‌ముందు అప్పీలు దాఖల్ చేసుకున్నారు అప్పీలు విచారణ రేపు జరుగుతుంది.

పాక్ రేడియోప్రచారం

పాకిస్తాన్ రేడియో సంత్‌ఫతేసింగ్ చర్యకు ప్రాధాన్యతనిచ్చి, ప్రముఖంగా ప్రసారం చేస్తుండటం, సంత్‌చర్యకు మత సంబంధం కల్పించడం ఢిల్లీలోని అధికారులు గమనించారు కూడా.

పత్రికలపై నిషేధం

ఢిల్లీలో ప్రచురించబడే నాలుగు దినపత్రికలను ఒక నెలపాటు పంజాబ్‌ప్రభుత్వం నిషేధించింది. సంత్‌ఫతేసింగ్ నిరాహారదీక్ష, ఆత్మాహుతికి సంబంధించిన వార్తలను, జిల్లా మేజిస్ట్రేటు పరిశీలించనిదే ప్రచురించరాదని, అందుకుగాను అలాంటివార్తలను మేజిస్ట్రేట్లకు చూపించాలని పంజాబ్‌లోనే ప్రచురించబడే 16 దినపత్రికలకు ఒక మామూలుపత్రికకు ఉత్తర్వులు జారీచేయడమైనది.

విన్న సాయంత్రము సంత్ ఫతేసింగ్ ఆరాటపడుతుండినారని వాలుగుపార్లు వేడి ఉప్పునీళ్లు త్రాగారని అకాలిదల్ కార్యదర్శి శ్రీ అర్జున్‌సింగ్ బుధిరాజా విన్న అమృతసర్‌లో చెప్పారు. డా. మర్డిందర్‌సింగ్ శ్రీ సంత్ ఫతేసింగ్‌ను పరీక్షించారు.

అకాలీ నాయకుడు తన సమాధానము శేషలో ప్రధానికి కృతజ్ఞతను చెల్లించారని, అయితే తన కోర్కెలను బాగా పరిశీలించనందుకు విచారాన్ని తెలిబుచ్చారని, పంజాబీ మనిషట్ల విపక్షణను చూపడం తానుసహించజాలనని కూడా తెలియజేశారని ఆయనకు సన్నిహితవర్గాలవారు చెప్పారు.

పంజాబీసుబాకు అన్యాయం జరిగిందని అనుకొనివుంటే అకాలీ నాయకుడు శాంతియుతమైన ప్రజాస్వామ్య పద్ధతులను అవలంబించివుండవలసిందని శ్రీ యోగిరాజా చండీఘడ్‌లో అన్నారు.

నిరాహారదీక్షవల్ల శాంతి భద్రతల సమస్య వుత్పన్నమవుతుందని, అన్ని సమస్యలను సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవచ్చు

బస్సు బోల్తా

విమానం కూలి 25 మంది మృతి

బీరుట్, డిసెంబర్ 16: సిరియా—ఇరాక్ సరిహద్దులో శిక్షక విమానం ఒక బస్సుమీద కూలిపోయిన ఫలితంగా 25మంది దుర్మరణం పాలైనారు.

బాగ్దాద్ రేడియో యీవార్తలను ప్రసారం చేస్తూ, బస్సులో వున్నవారిలో ఒక్క డ్రైవర్ మాత్రం బతికి ఉన్నట్లు వెల్లడించింది విమాన చోదకుడు కూడా మరణించాడు

చనిపోయిన ప్రయాణికులు సిరియా, పాలస్తీనా, లెబనాన్, సోమాలీలాండ్‌కు చెందిన వారు ఒక్కరు మాత్రం ఇరాక్ పౌరుడు

ఈబస్సు ఇరాక్‌నుండి సిరియాకు ప్రయాణం చేస్తుండగా యీదురి టన జరిగిందని బాగ్దాద్ రేడియో ప్రసారం చేసింది.

రాజస్థాన్ అణుశక్తి కేంద్రం విస్తరణకు కెనడా సహాయం

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిశంబర్ 17 : రాజస్థాన్ అణుశక్తికేంద్రం విస్తరణకు సంబంధించిన ఒక ఒడంబడికమీద భారత, కెనడా ప్రభుత్వాలు సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం రాజస్థాన్ కేంద్రానికి 2లక్షల కిలోవాట్ల యింకొక యూనిట్‌ను చేరుస్తారు

భారత అణుశక్తికేంద్రం అధ్యక్షుడు డా విక్రమ్ సారాభాయ్, కెనడా హైకమిషనర్ డి. రోలెండ్ మిచినర్ యీ ఒడంబడిక పత్రంమీద నిన్న సంతకాలు చేశారు.

రాజస్థాన్ అణుశక్తి కేంద్రాన్ని విస్తరించినప్పుడు అది, 4 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పాదన చేస్తుంది. ఈ విద్యుత్తు ఒక్క రాజస్థాన్‌కేకాక, ఉత్తర మండలంలోని యిరుగు పొరుగు రాష్ట్రాలకుగూడా లభ్యమవుతుంది.

ఈ అదనపు యూనిట్‌కు కావలసిన యంత్రాలను, తదితర యంత్ర సామగ్రిని కొనటంకోసం కెనడా ప్రభుత్వం, దాదాపు 385 లక్షల డాలర్ల ప్రత్యేక సహాయతి సదుపాయాలను కల్పిస్తుంది.

ఈ యంత్ర సామగ్రులను భారతదేశం, కెనడానుంచి దిగుమతి చేసుకోవచ్చు

ఈ కేంద్రం నిర్మాణంలో పాలైనంత వరకు భారతీయ ఇంజనీర్లను, నిపుణులను, యంత్రాలను ఉపయోగించడానికి ప్రయత్నం జరుగుతున్నది.

70 బస్తాల ఎరువుల పట్టివేత

విజయవాడ, డిశంబరు 16 : స్పెషల్ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు శ్రీ పతివాడ మాధ్యనారాయణ, శ్రీ ఎస్ వెంకటేశ్వరరావుల సహాయంతో విజయవాడ స్పెషల్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ ఏ సుందరవర్మన్ ఇటీవల పశ్చిమగోదావరి జిల్లాలోని విడదవోలు వద్ద అయిదువేల రూపాయలు ఖరీదు చేసే 70 బస్తాల అమ్మోనియం సల్ఫేట్‌ను స్వాధీనపరచుకున్నారు.

సైకిలు జీవితాంతం ఉపయోగపడుతుంది
హెర్క్యులిస్ మీ సొత్తుకు మంచి విలువైనది

విశిష్టమైన రకము, మితమైన వెలతో హెర్క్యులిస్ బైసికిళ్లలో ఆదర్శమైనది. ఎంతమాత్రము ఆశ్చర్యము లేదు. ప్రపంచమంతటా 135 దేశాలలో ఎక్కువగా అందరూ వాడేదే ఇది.

సౌత్ ఈస్ట్ ఏషియాలో మద్రాసునందు మంచి సాధన సదుపాయాలు కలిగిన పెద్ద సైకిల్ ఫ్యాక్టరీలో అంతర్జాతీయపు అర్హతలకు అనుగుణ్యంగా తయారుచేయబడింది.

హెర్క్యులిస్ ప్రపంచంలో పెద్ద సైకిళ్ల ఉత్పత్తిదారులైన ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, యు.కె. వారి సౌజన్యంతో ఖచ్చితముగా నిర్మింపబడినది.

హెర్క్యులిస్ ఒక్క సైకిలేకాదు జీవితకాలపు నేస్తము



ఇప్పుడు హెర్క్యులిస్ కొన్నారు
"హెర్క్యులిస్ కొనడానికి కష్టపడి కూడ పెట్టాను. ఆ 'హ' ఎంత మంచి పెట్టుబడి! ఎప్పు

వ్యాపారము

అందమైన బెంగుళూరు, బెనారస్ చీరలు విక్రయించి నెలకు రు. 700/- సంపాదించండి. ఉచిత కాటలాగుకు, రు. 100/- విలువగల 5 చీరల సాంపిల్ పెట్టుక వ్రాయండి : Sadhna Saree Mills (APM), Ajmeri Gate, Delhi.6

ఈ అచ్చివచ్చిన నోటు I.O.B. కి పెడుతుంది

... అక్కడ అది బాగా ఎక్కువగా పెరిగి దాని శక్తి తగ్గినదాకా తప్పకుండా ఉపయోగపడుతుంది.

కొన్ని కరెన్సీ నోట్లు చాలా అదృష్టవంతమైనవి. వెంటనే అవి కాలవవు. అటువంటి నోట్లను కనిపెట్టి భద్రపరచడానికి ఐఓబికి సంపదనుము. మీదుకూడా అచ్చివచ్చిన నోట్లను ఐఓబిలో కూడబెట్టండి. ఆ కూడబెట్టే విధానమెట్లు? వెంటనే మీకు అవసరంలేని వస్తువులను కొనడం మానుకుని చేయాలి. వేరూ మీ భావి జీవితంలోనూకూడా మీకు అచ్చివచ్చిన నోట్లు అదృష్టాన్ని తీసుకువస్తాయి. ఐఓబి మీకు సేవింగ్స్ బ్యాంక్ అకౌంటు, రెకరింగ్ డెపాజిట్ అకౌంటు, అధికంగా వడ్డీ రేటును గిట్టించే సౌకర్యాలను కలిగిస్తుంది. "ఎక్కువ అదా చేయుట ఎట్లు" అనే కరపత్రమునకు మీ దగ్గిర ఐ.ఓ.బి ఏజెంటును కలవండి.

ఐఓబి మీ పరిచయానికి ఎంత ఎన్నదైనా మీ సేవకు సిద్ధం.

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: 151 మౌంటు రోడ్డు, మద్రాసు.3

M Ct. ముత్తయ్య చెట్టియార్
K.M సంబంధ జనరల్ మేనేజర్

మీకు సమీపంలోని ఐఓబి బ్రాంచి

అరయార్, 77 సెకండ్ మెయిన్ రోడ్, గాంధినగర్—అమినిజికరై, 122, పూనమెల్లి హైరోడ్—ఆవడి, 11/65 నెహ్రూ బజార్ రోడ్ — అయనావరం, 17-A కొమ్మూరు హై రోడ్—కెథిడ్రల్, ఇబిలిల్డింగ్, 151 కాంథ్ రోడ్—చింతాద్రిపేట, 1/10 అరుణాచల నాయక్ స్ట్రీట్, ఎస్ప్లనేడ్, యువై రోడ్ ఇండియా బిల్డింగ్, ఎస్ రోడ్— ఇఐటి మిల్స్ కాంపౌండ్ బూత్ — కోడంబాక్కం, 133 అర్కాట్ రోడ్—మౌంట్ రోడ్, 167 మౌంట్‌రోడ్—మైలాపూరు, 2/93 రాయపేట హైరోడ్—పురసవాక్కం, 38 పురసవాక్కం హైరోడ్—పాంథోమ్, 1, శ్రీత్ కాజిల్ నాడు స్ట్రీట్—పెరాంబూరు, 213 పేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్ -తాంబరం, 4-E, మ్యాక్లీన్ స్ట్రీట్— త్యాగరాయనగర్, 89 పాండిబజార్ — తిరువలిక్కేణి, 578 హైరోడ్ -- ఏలూరు, మెయిన్ బజార్ — గుంటూరు, 'ఇండియన్ చేంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్', మెయిన్ రోడ్—5-37-116, పోర్ట్ రోడ్, బాటిపేట—హైద్రాబాద్, 5-1-743 బ్యాంక్‌స్ట్రీట్, సులా కంబజార్—కాకినాడ, 14/28-1-7 మెయిన్ రోడ్—మచిలీపట్నం, 22/391 అనంతపురం — వెల్లూరు, 14/286 క్లాక్ రోడ్—రాజమండ్రి, 15/218 మెయిన్‌రోడ్ — విజయవాడ, మునిసిపల్ ఆఫీస్ రోడ్ —27-6 32 వేకాశం రోడ్, గవర్నరుపేట—విశాఖపట్నం, 26-15-3 మెయిన్‌రోడ్, వి ఆర్ సి. వెస్ట్ బిల్డింగ్స్.



సింహావలోకనం:

అమెరికా రష్యాలతో భారతదేశం సంబంధాలు

డ్రాటీవల అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీకన్స్ అనుకోకుండా న్యూఢిల్లీలోని పాలంవిమానాశ్రయంలో కాస్సేపువుగి భారతవిదేశాంగమంత్రి శ్రీ చాగ్లాతో మంతనాలు జరిపారు. ఈ మంతనాల వ్యవహారం నిగూఢంగా వుండిపోయింది. ఆయన శ్రీ చాగ్లాతో ఏం మాట్లాడారో ఎవరికీ తెలియదు. కాని ఇందులో వున్న రహస్యం యిది కాదు. ఆయన అసలు ఢిల్లీకి ఎందు కొచ్చినట్లు? ఈ విషయం పరమ రహస్యంగా వుండిపోయింది.

శ్రీ రస్క్ ఢిల్లీ ప్రయాణం చాలా ఆలస్యమై జరిగిందని వేరే చెప్పుకోవక్కరలేదు. తొలి కార్యక్రమం ప్రకారం ఆయన భారత్‌లో దిగవలసిన పనిలేదు. భారత రాజధానిలో ఆగాలని ఆయన చివరిక్షణంలో నిశ్చయించుకున్నారు. అందువల్ల ఈ నిర్ణయం వెనుక బలవత్తరమైన కారణం ఏదో వుండి తీరాలని భావించవలసి వస్తున్నది. ఇలా భావించటం సమర్థనీయం కూడా. శ్రీ రస్క్ ప్రయాణం చేసిన బోయింగ్ విమానం ఇంధనాన్ని నింపుకోవటానికి ఢిల్లీలో ఆగవలసిన పనిలేదు. అటువంటి అవసరం లేకుండానే అది బాంగ్‌కాక్ మండి నరసరి సెప్రాన్‌కు వెళ్ళగలిగి వుండేది. ఇంధనాన్ని నింపుకోవటానికి ఆయన విమానం ఢిల్లీలో ఆగిందంటే నమ్మేవాళ్ళు ఎవరూ వుండరు. శ్రీ రస్క్‌కు శ్రీ చాగ్లాపై హాటాత్తుగా ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చి ఆయన ఆరోగ్యం ఎలావుందో కనుక్కోవటానికి ఢిల్లీలో దిగారని చెప్పినా కూడా నమ్మేవాళ్ళు వుండరు.

ఈ కారణంగా శ్రీ రస్క్ న్యూఢిల్లీలో ఆగటానికి నిశ్చయించుకున్నట్టు వార్త రాగానే రెండు రకాల ఆలోచనలు కలిగాయి. మొదటిది— వియత్నాం విషయంలో ఏదైనా ముఖ్యమైన పరిణామం రానున్నదేమో, ఆ విషయాన్ని వాషింగ్టన్ అత్యవసరంగా భారత ప్రభుత్వానికి అందజేయాలనుకున్నదేమో అని అనుకున్నారు. రెండవది— భారత దేశంతో సంబంధాలు ఇంకొంతమాత్రం క్షీణించిపోవ్వకూడదని అమెరికా చిట్టచివరకు గుర్తించి, వుంటుందని, ఇటీవలి ధోరణిని తిరుగుముఖాన్ని పట్టించటానికి శ్రీ రస్క్ పూనుకుంటున్నారేమో అనే అశ కలిగింది. ఆపోర సమస్యలు ఆయన ఏదైనా శుభవార్తను మోసుకొస్తున్నారనే విశ్వాసం ఇందులో దాగి ఉన్నది.

కాని విమానాశ్రయంలో జరిగిన మంతనాలతో ఈ రెండూ పూర్తిగానూ కుప్పకూలిపోయాయి. వియత్నాము సమస్యపైన కాని, ఆపోర సమస్యపైనకాని, భారత్— అమెరికా సంబంధాలు సంబంధించిన మరే ఇతర విషయంపైన కాని అమెరికా విదేశాంగమంత్రి కొత్త విషయాన్ని, చెప్పుకోదగిన విషయాన్ని, లేదా ఉపయోగకరమైన విషయాన్ని చెప్పలేదు. వారి యోచన్ను సంభాషణ నిరర్థకంగా వున్నట్టు కనబడింది. ఈ పరిస్థితులలో శ్రీ చాగ్లా ఈ మంతనాలు ఉపయోగకరంగా వున్నాయని, ఇవి సత్ఫలితాలకు దారితీయనున్నవని పత్రికా విలేకరులతో అన్నారు ఈ మాటలకు అర్థం ఏమిటో బోధపడటం లేదు.

పాలం విమానాశ్రయంలో జరిగిన ఈ పనికిమాలిన సమావేశాలకు సంబంధించిన మరొక విషయం పేర్కొనక తగ్గది. చాగ్లా, రస్క్ ఎక్కడ, ఎలా సమావేశం కావాలనే విషయంలో కూడా అమెరికా రాయబారి కార్యాలయం, భారత విదేశాంగ కార్యాలయం విరుద్ధాభిప్రాయానికి రాలేకపోయినట్టు కనబడుతున్నది అమెరికా రాయబారి కార్యాలయం ఎంతో రహస్యంగా శ్రీ రస్క్ ఢిల్లీలో దిగవచ్చునని విదేశాంగ కార్యాలయానికి తెలియజేసింది. శ్రీ రస్క్ విమానాశ్రయం మండి కారులో రూబెల్టు భవనానికి వెళ్ళారని, అక్కడ శ్రీ చాగ్లా ఆయనతో కలిసి భోజనం చేస్తే బాగుంటుందని రాయబారి కార్యాలయం మాచించింది. దానికి భారతీయ అధికారులు న్యూఢిల్లీలో భోజన సమయంలో శ్రీ రస్క్‌ను కలుసుకోవటం అంటూ జరిగితే శ్రీ చాగ్లా అభ్యాగతులుగా వుండాలికాని అతిథిగా కాదని జవాబిచ్చారు. వారలా ఉపన్యచ్చారంటే అర్థం చేసుకోవచ్చును. కాని ఈ జవాబు అమెరికా రాయబారి కార్యాలయానికి నచ్చినట్టు లేదు. అందువల్ల ఒక వింతపద్ధతిని అమలు చేశారు. దానిప్రకారం శ్రీ రస్క్, శ్రీ వెస్టర్ బవుల్స్ విమానంలోనే కలిసి భోంచేశారు.

* * *

శ్రీ రస్క్ ఢిల్లీలో ఆగి మంతనాలు జరపటం వల్ల ఎటువంటి ప్రయోజనం ఒనగూడి రాలేదు. దురదృష్టవశాత్తు ఇటువంటి పరిణామం ఇదొక్కటే కాదు. కొంతకాలంగా భారత్, అమెరికా దేశాల సంబంధాలు బాగుండటం లేదు. ఇవి కోవిలయంగాను, పోవికరంగాను వున్నాయి. శ్రీ రస్క్ పర్యటన వైఫల్యం ఉభయ దేశాల సంబంధాలు వున్న దుస్థితికి చిహ్నంగా వున్నది.

అయితే భారత్— అమెరికా సంబంధాలు యిదివరలో అనేకసార్లు ఒడుదుడుకులను చవిచూసిన మాట నిజమే. ఈ సంగతిని ఇక్కడ గుర్తుకు తేవటం అవసరం. ఈ సంబంధాలు వుంటే అతిప్రస్ఫుటంగా వుంటాయి లేకపోతే అనావృష్టిగా వుంటాయి. ఒకసారి అలాగ, మరొకసారి ఇలాగ అవి మారుతూ వస్తున్నాయి కచ్ సంఘర్షణ సమయంలో లేక శ్రీ శాస్త్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నప్పుడు భారత్— అమెరికా సంబంధాలు బాగా దెబ్బతినిపోయాయి. తర్వాత శ్రీమతి గాంధి వాషింగ్టన్‌లో పర్యటించినప్పుడు అవి ఎంతో బాగున్నాయి. ఇప్పుడు భారత్— అమెరికా సంబంధాలు బాగుండలేదు. మళ్ళా అవి బాగుపడవచ్చును. ఈ సంబంధాలు ఒకసారి ఇటు, ఒకసారి యిటు పూగుతూనే వున్నాయి. అందువల్ల, పరిస్థితి బాగుపడదని అనుకోవటానికి ఆస్కారం లేదు కాని భారత్— — అమెరికా సంబంధాలలో యిటీవల కనిపించిన క్షీణతలో మనస్తాపాన్ని కలిగించే ఒకటి, రెండు విషయాలు కనబడుతున్నాయి ఇవి ప్రస్తుత పరిస్థితిని ఇదివరలో కన్నా ఘోరంగా తయారు చేస్తున్నాయి.

భారత్— అమెరికా సంబంధాలలో భారత్‌పై అమెరికాకు, అమెరికాపై భారత్‌కు కోపం వచ్చిన సందర్భాలు వున్నాయి. కాని శనివారు అమెరికా ప్రదర్శిస్తున్నటువంటి అలక్ష్యభావాన్ని చేరుకోలేంత పరిస్థితి ఇది వరలో ఎన్నడూ రాలేదు. వాషింగ్టన్, ఆ మాటకొస్తే న్యూఢిల్లీలోని అమెరికా రాయబారి కార్యాలయం పైతం, భారతీయ అధికారులను తప్పించుకుని దూరంగా వుంటున్నాయి. గడచిన రెండు దశాబ్దాలలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ ఏర్పడలేదు. ఉభయ దేశాలకు కొన్ని సమస్యలు వున్నాయని, వాటి సాధనకు రెండూ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాయని చెప్పుకుని గర్వపడుతున్న ఈ రెండు దేశాలమధ్య సమాచార సంబంధాలు తెగిపోయినట్టు కనిపిస్తున్నది. ఇందుకు అనేక ఉదాహరణలు వున్నాయి. అందులో ఒకదానిని గూర్చి చెప్పుకుందాం. వార్తాపత్రికలు యిటీవల అమెరికా రాయబారి కంగా అయిదుగురు ఉన్నతస్థాయి గూఢచారులను భారత్‌కు పంపటానికి అనుమతి యివ్వాలని నిర్ణయించినట్టు ఒకవార్తను ప్రకటించాయి. కాని ఇంతవరకు అధికారులు ఈ విషయమై ఒక మాట కూడా మాట్లాడలేదు.

సమాచార సంబంధాలు లేకపోవటం ఉభయ దేశాలమధ్య హటాత్తుగా ఒక గట్టి గోడను నిర్మిస్తున్నది. ప్రస్తుత ప్రతిబంధకతకు ముఖ్యకారణం కలవరపాటును కలిగిస్తున్న ఆపోర సమస్య. ఉభయ దేశాలు దేనికదే మనుగడ వుండటానికి కారణం ఆపోర సమస్యే. ఇదివరలో పాకిస్తాన్ పాటాన్ కాంకులను ప్రయోగించినప్పుడు, భారత్— రష్యా సమిష్టి ప్రకటనలు వెలువడినప్పుడు వాటిలో వాడిన పదజాలాన్ని గురించి ఉభయ దేశాలు వాదించుకోవటం జరిగింది. అయితే ఉభయులకు పొసికలుగనిధోరణి తగ్గించుకోవటం జరిగింది. కాని దుస్సూచన ఆపోర సమస్యపై భారతీయ అధికారులు సంకోచం వల్ల మనుగడ వుండిపోతున్నారు. తాము నోరు మూసుకుని కూర్చుంటే సరిపోతుందని, దాచిపెడితే తగు పరిశీలనం చేర్చుకోవటం న్యూఢిల్లీ వంతుకు వదలిపెట్టాలని అమెరికా భావిస్తున్నట్టు కన్పిస్తున్నది.

అమెరికా మాట్లాడకూడదని బిక్షించుకుని కూర్చున్నట్టు కనబడుతున్నా భారత్ విచారకరమైన ఈ పరిస్థితి ఎందుకు కొనసాగినప్పుడో బోధపడటం లేదు. ఆపోర విషయంలో ఒకరిపై ఆధారపడవలసిన శోచనీయమైన స్థితిని మనకు మనమే తెచ్చిపెట్టుకున్నాం. అటువంటి స్థితిలో ఆలో, యిలో ఖచ్చితంగా ఒకమాట చెప్పాలని వాషింగ్టన్‌ను ఖరాండిగా అడిగితే వచ్చే సమ్మేమీలేదు. ఆపోర సరఫరాకై చేసిన అభ్యర్థనను భారత్ హుందాగా ఉపసంహరించుకోవటం యింతకన్నా మంచి పని. ఎందుకంటే ప్రపంచంలో అతి శక్తివంతమైన పెద్ద ప్రజాస్వామిక దేశాలు ఈ రెండూ. ఈ దేశాల సంబంధాలు ఒక్క ఆర్థికసహాయం, ఆపోరసహాయం మీద మాత్రమే ఆధారపడి వుండవు. సహాయం యివ్వని, యివ్వకపోని ఈ రెండు దేశాలు తమ ప్రధాన జాతీయ ప్రయోజనాలను సాధించుకోవటానికిగాను కనీసం మామూలు సంబంధాల నైనా నిలుపుకోవలసి వుంటుంది. అప్రమత్తతమే అయినా ఇక్కడ ఒక విషయాన్ని చెప్పుకోవాలి. మనం ఎంత ఆపోరాన్ని పండించుకోగలమో, ఎంత కొనుక్కోగలమో దానితోనే ప్రతికటం నిర్ణయించుకుంటే అది మనకెంతో మేలును చేకూరుస్తుంది.

* * *

దేశంలో సాధారణ ఎన్నికలు దగ్గర పడ్డాయి. కొన్ని ప్రాంతాలలో తీవ్రమైన దుర్భిక్షం నిర్వచించింది. ఈ స్థితిలో భారత ప్రభుత్వం ధైర్యంగా వ్యవహరించటానికి యిష్టం చూపటం లేదంటే అర్థం చేసుకోవచ్చును. కాని అమెరికా ప్రభుత్వంయొక్క వైఖరి ఎందు కీలా వున్నదో అర్థం కావటం లేదు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ప్రజాస్వామ్య సాయకుని కన్నా రోమన్ చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారు. వారి పోటీని తట్టుకుని అనుకూలతను పెంచుకోగలరు. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు కృత్తికానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం :

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు కంటే మీరు స్వతంత్రంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. సంతోషకరమైన వార్తలను వింటారు. పునర్వసూనక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం :

ఈ దినం కూడా బాగా ఉండదు మాట పట్టింపుల వలన వృత్తిలో చికాకులు అవకాశాలను కూడా కోల్పోతారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి ఆశ్లేషానక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

సింహం :

ప్రయత్నించిన ప్రతి పని మలుపుగా నెరవేరుతుంది కాని ఫలితం మాత్రం సంతృప్తికరంగా ఉండదు రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. బంధుమిత్రులను కల్పుకొంటారు. మఘానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య :

వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్పభేదాభిప్రాయాలు వస్తాయి. చిత్తానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల :

వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా బాధాదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సోటివారిలో గౌరవం బాగా ఉంటుంది. మాతన విషయాలను తెల్పుకొంటారు. విశాఖానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృశ్చికం :

మీ స్వంత పనులు మలుపుగానే నెరవేరుతాయి గాని యితరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది ప్రయాణాలవలన చేస్తారు జ్యేష్ఠానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు :

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సహకరంగా ఉంటాయి, అధికారుల వలన అరగవలసిన వ్యవహారాలు క్రమ మీద నెరవేరుతాయి. అనుకూల వార్తలను వింటారు. విలువ వస్తువులు కొంటారు. మూలానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం:

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో మాటపాటకాలు లభిస్తాయి వృత్తిలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది ఉద్యోగంలో మీ మంచితనమే మీకు యిబ్బంది కలిగిస్తుంది శ్రవణనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కుంభం:

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. వ్యాపారం భారీయెత్తున చేయడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు ఆరోగ్యం బాగా ఉండదు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం :

కొన్ని వ్యవహారాల్లో ఆధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది రేవతీనక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది

—మహేష్]

* దినఫలం *

19-12-1966 సోమవారం
శక వర్షం 1888 మార్గశిరమాసం 28
సూర్యోదయ వ్యవహారాలకు

డిశంబరు 19 సోమవారం మధ్యాహ్నం గం. 1 53 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. 20 మంగళవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు

డిశంబరు 19 సోమవారం మధ్యాహ్నం గం. 1 53 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. (మునియోగం మంచిదికాదు) 20 మంగళవారం తిథి మంచిదికాదు నక్షత్రం సామాన్యం (సిద్ధయోగం మంచిది.)
(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం

డిశంబరు 19— వృత్తి వ్యాపారాల్లో ప్రయాణ మీద ప్రయోజనం మరొకరికి కాగల పరిస్థితి తరుచుగా యేర్పడుతుంది. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది వృత్తి రీత్యా దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో యితరులు చేసిన పొరబాట్లకు కూడా మీరే బాధ్యత వహించవలసి వస్తుంది ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులు చాలా శ్రమ మీద కృతార్థులు కావచ్చును.

మేషం:

వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వృత్తిలో మాతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. అశ్వినీనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం :

వ్యాపారంలో ముమ్మరంగా ఉపయోగించగల వ్యక్తులను కల్పుకొంటారు. వృత్తిలో కొత్త

రాష్ట్రవార్తలు

భారత్ పట్ల అమెరికా విధానం

అమెరికా సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ పాల్ మారిస్ వివరణ

విజయవాడ, డిసెంబరు 14: రాజకీయ సుస్థిరత, ఆర్థిక స్వయంపోషకత్వం కల, స్వతంత్ర భారతదేశం ఆసియా ఖండంలో శాంతిభద్రతలు నెలకొల్పటానికి, ఆసియా దేశాలు ఆర్థికంగా, రాజకీయంగా పటిష్టం కావటానికి దోహదం చేయగలదని, అటువంటి ఆర్థిక రాజకీయ పటిష్టమైన ఆసియాఖండం ప్రపంచశాంతి భద్రతలను సమకూర్చగలదనే గాఢ విశ్వాసంతోనే భారతదేశంపట్ల అమెరికా దేశపు దృక్పథం విధానం రూపొందించబడింది ఈ రోజు సాయంత్రం ఇక్కడ విజయవాడ వైద్యసంఘం హాలులో ప్రపంచ వ్యవహారాలు చర్చించే భారతీయ సంస్థ విజయవాడశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన సభలో మద్రాసులోని అమెరికా సమాచార శాఖ డైరెక్టరు శ్రీ పాల్ కె మారిస్ సమక్షం చేశారు

మనవ ప్రేమతో ప్రారంభమైన ఈ సమావేశంలో సంస్థ కార్యదర్శి శ్రీ బి. మురళీ మోహన్ సభికులకు స్వాగతం పలికారు సంస్థ ఉపాధ్యక్షులు డా ఎన్. ఎం చారి సభకు అధ్యక్షత వహించి ముఖ్యఅతిథి శ్రీ మారిస్‌ను పరిచయం చేశారు.

భారతదేశంలోను, అమెరికాలోను కూడా ప్రజల స్వాతంత్ర్యం, శాంతి, ప్రజాస్వామ్యం వ్యక్తిత్వం, వ్యక్తిస్వాతంత్ర్యం, ప్రగాఢమైన విశ్వాసం కలిగివున్నారని, ఈ కారణంచేతనే భారతదేశంపట్ల అమెరికా శ ప్రజలకు ఎంతో అభిమానం గౌరవం ఉన్నాయన్నారు భారత శానికి ప్రపంచంలోని ఇతర దేశాలన్నీ కలసి చేసిన ఆర్థిక సాంకేతిక సహాయంలో 60 శాతం అమెరికా చేసింది, 60000 మంది భారతీయులు అమెరికాలో ఉన్నత, సాంకేతిక విద్యలో శిక్షణ పొందారని, కనీసం ఒక వెయ్యిమందైనా ఆధ్యాపకులు ఉన్నతవిద్య సంస్థలలోను, ప్రయోగ పరిశోధన శాలలోను పనిచేస్తున్నారని వివరం చేశారు

అమెరికాదేశపు మవులిక విధానాలను సంకల్పాలను నిర్వహించటానికి శ్రీ మారిస్ అమెరికా దేశపు పరిత్రమ సిబ్బందిలో నిలుపుతారని శ్రీ మారిస్ "ఆంధ్రపత్రిక" కార్యాలయం సందర్శన

శ్రీ పాల్ మారిస్ నేటి ఉదయం ఆంధ్రపత్రిక కార్యాలయాన్ని సందర్శించారు.

అదిలాబాద్‌లో అవధానికి సన్మానం

అదిలాబాద్, డిశంబర్ 12: ఇటీవల యిక్కడ, అష్టావధానము చేసిన, ప్రొద్దుటూరు వాస్తవ్యులు శ్రీ సి వి సుబ్బన్నకు సన్మానం జరిపారు.

జిల్లా పరిషత్ సమావేశ మందిరమున, కలెక్టరు శ్రీ కె రంగారావు అధ్యక్షతన ప్రభుత్వ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన శ్రీ సుబ్బన్న అష్టావధానం చేశారు పాటశాల సారస్వత సంఘం వక్తాన శతావధాని శ్రీ సుబ్బన్నకు రు 58 లు బహూకరించారు. జిల్లా పరిషత్ మందిరంలో అవధానికి దుళ్ళాలువ, సూటబడ పార్సు బహూకరించారు. కలెక్టరు, పండితులు అవధాని శక్తి సామర్థ్యములను ప్రశంసించారు.

ప్రభుత్వ బేసిక్ ట్రయినింగ్ స్కూలులో శ్రీ సి. వి. కొండారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యగాన సభలో శ్రీ సుబ్బన్న తాము రచించిన "గోవ వధూశ్రేష్ఠవల్యము" నుండి కొన్ని పద్యములను చదివి వినిపించారు. జిల్లా కేంద్ర శ్రేష్ఠ పౌరుల వారి యౌజమాన్యమున, శ్రీ ఎం ఎస్ శాస్త్రి అధ్యక్షతన జరిగిన సారస్వత సభలో "ఆంధ్ర సాహిత్య వికాసము" మ గురించి, ఎల్. ఐ. సి కల్చరల్ క్లబ్ యౌజమాన్యమున జరిగిన సభలో "శ్రీ నాథుని కవితా ప్రతిభ"ను గురించి శ్రీ సుబ్బన్న ఉపన్యసించారు

ప్రభుత్వ కళాశాల ఆంధ్ర సారస్వత సంఘం పక్షాన జరిగిన సాహిత్యసభలో శ్రీ సుబ్బన్నను సన్మానించారు

ఉత్తమ తెలుగు చిత్రాలకు బహుమతులు రాష్ట్రప్రభుత్వ పోటీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15: రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమను ప్రోత్సహించేందుకు జరిగిన నిర్ణయాన్ని అనుసరించి, 1966 సంవత్సరంలో తయారైన ఉత్తమ తెలుగు చిత్రాలను ఎన్నికచేసే నిమిత్తం ప్రభుత్వం ఎంట్రీ కోరినట్లు నేడు జారీ అయిన పత్రిక ప్రకటన తెల్పుతోంది. 1967 ఫిబ్రవరి 10 వ తేదీలోగా ఎంట్రీలను పంపుకోవలసి ఉంటుంది.

దేశంలో ఏ ప్రాంతంలో తయారైన తెలుగు కథాచిత్రాలు అయినా ఈ పోటీలో పాల్గొని బహుమతులు పొందవచ్చు. డాక్యుమెంటరీలు, విద్య విషయిక చిత్రాలు, పిల్లల చిత్రాలు ఆంధ్రప్రదేశ్‌లో తయారు అయినవి మాత్రమే అయివుండాలి.

ఉత్తమ కథాచిత్రాలకు ఈ దిగువ బహుమతులు లభిస్తాయి. మొదటి బహుమతి పొందిన చిత్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బంగారునంది, నిర్మాతకు రు. 10 వేలు నగదు బహుమతి, దర్శకునకు రు. 4 వేలు నగదు బహుమతి.

రెండవ బహుమతి పొందిన చిత్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాంస్యనంది, నిర్మాతకు రు. 3 వేలు నగదు, బహుమతి, దర్శకునకు ఒక వెయ్యి రూపాయలు నగదు బహుమతి.

మూడవ బహుమతి పొందిన చిత్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెండి నంది, నిర్మాతకు ఒక వెయ్యి రూపాయలు నగదు బహుమతి, దర్శకునకు రు 500 నగదు బహుమతి, యోగ్యతాపత్రం.

పై బహుమతులేకాక, అత్యుత్తమ కథా రచయితకు వెయ్యి రూపాయలు, ఉత్తమ కథా రచయితకు రు 500 నగదు బహుమతులు ఇస్తారు.

ఇదేవిధంగా డాక్యుమెంటరీలలోనూ, పిల్లల చిత్రాలలోనూ కూడా ఉత్తమచిత్రాలకు బంగారు, వెండి, కంచు నందులు అభిస్తాయి. ఉత్తమ విద్య విషయక చిత్రాలకు బంగారు, వెండి నందులు మాత్రమే ఇస్తారు

కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరము

నెల్లూరు, డిశంబరు 16. నెల్లూరు పంచాయతీసమితి ఆధ్వర్యమున పల్లికొండ గ్రామంలో యిటీ ం కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరము విర్వహించబడినది 70 మంది శిక్షణ పొందారు ఈ సందర్భంగా 69 మందికి సంతాన నిరోధక చికిత్స జరిపారు ఆఖరు రోజు కార్యక్రమానికి సమితి అధ్యక్షుడు శ్రీ బి రామిగౌడు అధ్యక్షత వహించారు మండల వికాసాధికారి శ్రీ కె జయరామన్ ఉన్నతాధికారి పాల్గొన్నారు జిల్లా కుటుంబ నియంత్రణ శాఖాధికారి కుమారి జానకి శిక్షణ పొందిన వారికి యోగ్యతాపత్రాలు పంపిణీచేశారు శ్రీ వెంకటరత్నం వందన సమర్పణ చేశారు.

తుటుంబ నియంత్రణ పక్షోత్సవము

మద్రాసు, డిశంబర్ 17: ఇక్కడ అడయార్‌లోని ఆంధ్ర మహిళాసభ నర్సింగ్ హోంలో యీనెల 5 వ తేదీనుండి కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలు జరిపారు. 8 వ తేదీన శ్రీమతి డి. అంజనీ దయానంద్ అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. గర్భనిరోధక చికిత్సలు చేయించుకున్న మహిళలు కాంట్రాసెప్టివ్‌లు, లూప్‌ల ప్రయోజనాలను వివరించారు. నారాయణస్వామిశెట్టిపాలెంలోను, పార్క్ షోర్ ఎస్టేట్‌లోను సమావేశాలు జరిపారు. ఫిల్ము ప్రదర్శనలు కూడా చూపించారు. డెంటు శ్రీ తారాసింగ్‌ను ఖైదీలుచంపివేశారు ఆర్ ఆయన శవాన్ని పరీక్ష నిమిత్తం నిలిపి అస్పత్రికి పంపారు ఒక ఖైదీవల్ల ఆయన దురుసుగా వ్యవహరించాడని, దానితో ఆగ్రహించిన ఇతర ఖైదీలు ఈపని చేశారని తెలుస్తున్నది.

శాసనసభకు అతివాద కమ్యూనిస్టుల అభ్యర్థులు

విజయవాడ, డిసెంబర్ 17. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు, వచ్చేజనరల్ ఎన్నికలలో క్రిందివారిని తమ అభ్యర్థులుగా రాష్ట్ర అతివాద కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది

